నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం 23 ఫిబ్రవరి 2023

పురాతన రాముని గుట్ట దేవాలయ అభివృద్ధికి కృషి



నవ తెలంగాణ-కొండపాక

కొండపాకలోని వందల సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతన రాముని గుట్ట దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. బుధవారం ఆయన డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన దేవాలయాలను భావితరాలకు అందించాల్సిన అవసరం అందరి పైన ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు లక్ష్మారెడ్డి ,మహిపాల్ రెడ్డి, చిట్టి నరసింహారెడ్డి, స్వామి, తదితరులు ఉన్నారు.

గర్భవతులకు గ్రీటింగ్ కార్డుల పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం పాలమాకుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు మంత్రి హరీష్ రావు చొరవతో గ్రామ సర్పంచ్ పంగ కుమార్ బుధవారం గ్రీటింగ్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్డులో టీకాలు ఎప్పుడు వేసుకోవాలని బాలింతలు తీసుకోవాల్సిన ప్రోటీన్స్ వివరాలు అన్ని పొందుపరచడం జరిగిందన్నారు. గర్భవతులందరూ ఆరోగ్య నియమాలను తప్పకుండా పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రేణుక, ఆశా వర్కర్లు కవిత, బాలలక్ష్మి, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ కార్పొరేషన్ రుణాల కోసం 25న ఇంటర్వ్యూ

నవతెలంగాణ-తొగుట

మైనార్టీ కార్పొరేషన్ రుణాల కోసం ఈ నెల 25న ఇంటర్వ్యూ నిర్వహిస్తామని ఎంపీడీవో శ్రీధర్ తెలి పారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడు తూ 2021-2022 సంవత్సరంలో ఆన్ లైన్ ద్వారా మైనార్టీ కార్పొరేషన్ సాఫ్టిడి యూనిట్ల కొరకు దర ఖాస్తు చేసుకున్న వారు హాజరు కావాలన్నారు.లబ్ది దారులను ఎంపిక చేసేందుకు బ్యాంకు,మండల అధికారుల చేత సంయుక్తంగా ఇంటర్వ్యూ నిర్వ హిస్తా మన్నారు.25 వ తేదీన ఉదయం 11 గంట లకు ఎంపీడీవో కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూ హాజరు కావాలని సూచించారు.

ఎంఎల్ఓ పాయింట్‌లో పీడీఎస్ బియ్యం వేలం

నవతెలంగాణ-తొగుట

ఎంఎల్ఓ పాయింట్‌లో పీడీఎస్ బియ్యం వేలం నిర్వహిస్తామని ఇంచార్జ్ తహసీల్దార్ మహమ్మద్ జహీర్ అన్నారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడు తూ అదనపు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వివిధ ప్రాంతలల్లో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం తొగుట ఎంఎల్ఓ పాయింట్ నిల్వ చేసినట్లు తెలిపారు. 493.50 క్వింటాళ్ల నిలువ చేసిన బియ్యాన్ని గురువారం ఉదయం 11 గంటలకు వేలం వేస్తామన్నారు.

పెరటి కోళ్లతో ఉపాధి



నవతెలంగాణ-కొండపాక

పెరటి కోళ్ల పెంపకంతో ఉపాధి పొందొచ్చని పశు సంవర్ధక శాఖ కొండపాక డాక్టర్ మోహన్ లాల్ అన్నారు. కొండపాకలో బుధవారం మండలంలోని 80 మందికి పెరటి కోళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరటి కోళ్లను ఇంటివద్ద పెంచుకోవచ్చని దానివల్ల అన్ని విధాలుగా ఉపయోగ ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కనక రాములు తదితరులు ఉన్నారు.

గట్టు మల్లన్న దర్శించుకున్న డైరెక్టర్లు



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని కొండాపూర్ గట్టు మల్లన్న ను కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్లు జాటోతు స్వప్న నరసింహ, చెట్కూరి తిరుపతి, కాసర్ల కనకరాజు, నామిరెడ్డి సౌజన్య రవీందర్ రెడ్డి, పచ్చిమడ్ల సిద్దిరాము లు గౌడ్ బుధవారం దర్శనం చేసుకొని మొక్కలు చెల్లించుకున్నారు

నేరస్తుడికి జైలు శిక్ష

నవతెలంగాణ-బెజ్జంకి

పోలీసుల విధులకు ఆటంకం కలిగించాడనే ఫిర్యాదు మేరకు హుస్నాబాద్ న్యాయస్థానం న్యాయమూర్తి కృష్ణ తేజ్ కేసు పూర్వపరాలు పరిశీలించి నేరస్తుడికి నెల రోజుల జైలు శిక్ష లేదా రూ.7500 జరిమానా విధించినట్లు బుధవారం పోలీసులు తెలిపారు. మండల కేంద్రానికి అనుబంధ గ్రామమైన ఎల్లంపల్లికి చెందిన సంగెం రూపేశ్ 2019 ఫిబ్రవరి 19న బెజ్జంకి పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న కానిస్టేబుల్ సుధాకర్ తన విధులకు ఆటంకం కలిగించాడనే పిర్యాదు మేరకు ఎస్ఐ అభిలాష్ కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరపర్చారు. కేసు పూర్వపరాలు విచారించి నేరస్తుడికి న్యాయమూర్తి శిక్ష ఖారారు చేసినట్టు న్యాయస్థానం కానిస్టేబుల్ సంపత్ తెలిపారు.

ఏరియా ఆసుపత్రిలో ఒకేరోజు 16 ఆపరేషన్లు



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక ప్రభుత్వ ఏరి యా ఆసుపత్రిలో బుధవా రం 16 మంది గర్భిణు లకు ఆపరేషన్ చేశారు. ఆసుపత్రి సూ పరింటెండెంట్ డా.హేమ రాజ్ సింగ్ మాట్లాడు తూ తనతో పాటు డా.అనిత, డా.రా ఘవేంద్ర ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్లను చేశామన్నా రు. విజయవంతంగా 16 ఆపరేషన్లు చేసి 16 మంది పండంటి బిడ్డలకు కాన్పు చేయడం జరిగిందన్నారు.

పార్టీ పటిష్టతకు కృషి చేయాలి



నవతెలంగాణ-కొండపాక

పార్టీ పటిష్టతకు ప్రతి కార్యకర్త అంకితభావంతో కృషి చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ గౌడ్, సీనియర్ నాయకులు గురువారెడ్డి అన్నారు. మేదినిపూర్ గ్రామంలో బుధవారం శక్తి కేంద్ర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ప్రత్యామ్నాయం కోసం ప్రజలు చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శశిధర్ రెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.



బాబోయ్ కుక్కలు!

- గ్రామ సింహాలను చూసి భయపడుతున్న ప్రజలు
- వీధి కుక్కల బెడదను నివారించాలని స్థానికుల వేలుకోలు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గ్రామ సింహాల స్వైర విహారం గజ్వేల్ మున్సిపాలిటీలో రోజురోజుకు అధికమవుతోంది. ఇంటి నుంచి వీధిలోకి రావాలంటే చిన్నారులతో సహా వృద్దుల వరకు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని రావాల్సిన పరిస్థితి నెలకొంటోంది. ఏ సమయంలో ఎక్కడ నుంచి వచ్చి గ్రామ సింహాలు మీద పడతాయోనని జంకుతున్నారు. వీధి కుక్కల స్వైర విహారంతో కనీస అవసరాల కోసం బయటికి రావాలన్న భయపడాల్సిన పరిస్థితి ఉంది. మున్సిపల్ పరిధిలోని గజ్వేల్, ప్రజ్ఞాపూర్, గుండన్నపల్లి, ముట్రాజుపల్లి, సంగాపూర్, ఆర్అండ్ఆర్ కాలనీలో వీధి కుక్కలు వీరంగాన్ని సృష్టిస్తున్నాయి. చిలికి చిలికి గాలి వానలా ఒకటి రెండు మొదలై పదుల సంఖ్యలో ఒక చోట చేరుతున్నాయి. వీధుల్లో గుంపులు గుంపులుగా సంచరిస్తూ కాలనీవాసులకు గుబులు పుట్టిస్తున్నాయి. గతంలో వీధి కుక్కల బారిన పడి సుమారు 50 మంది గాయాల పాలయ్యారు. ఇటీవల మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో ఒకేరోజు 14 మందికి వీధి కుక్కలు గాయాలు చేశాయి. వీధి కుక్కల బారి నుంచి తమకు విముక్తి కలిగించాలని గ్రామస్తులు అధికారులను, నాయకులను వేడుకున్నారు. ప్రజ్ఞాపూర్ లో వీధి కుక్కల బారిన పడిన బాధితులను రాష్ట్ర ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్.సీ రాజమౌళి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పరామర్శించారు. వెంటనే వీధి కుక్కల విధ్వంసాలను ఆపేందుకు చర్యలు తీసుకుంటామని బాధితులతో తెలిపినట్లు సమాచారం. ఈ ప్రమాదాలు ప్రతి ఏటా పునరావృతం అవుతున్న అధికారులు మాత్రం పటిష్టమైన చర్యలు తీసుకోవడం లేదు. దీంతో ప్రజలు ప్రతి ఏటా 50 నుంచి 100 మంది వీధి కుక్కల కాటుకు భలై అనారోగ్యాల పాలవుతున్నారు. వీధి కుక్కలతో దెబ్బతిన్న బాధితులు హైదరాబాద్, సిద్దిపేట్, గజ్వేల్, ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీధి గుండా ఏదైనా షాపుకు వెళ్లాలని చిన్నారులు వస్తున్న సమయంలో వీధి కుక్కలు విచ్చలవిడిగా ఆ చిన్నారులపై దాడి చేసి తీవ్ర గాయాలు పరిచాయి. అమాయకులైన ప్రజలను అన్యాయంగా వీధి కుక్కలు దాడి చేసి వారి జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ పాలకవర్గం వీధి కుక్కల స్వైర విహారాలను సంపూర్ణంగా లేకుండా చేయాలని మున్సిపల్ పట్టణవాసులు కోరుకుంటున్నారు.

మటన్, చికెన్‌తో ఎగ్రెక్కిపోతున్న వీధి కుక్కలు

బుధవారం, ఆదివారం మున్సిపల్ పరిధిలో చికెన్, మటన్, షాపు యజమానులు వ్యాపారులు కొనసాగిస్తారు. చికెన్ మటన్ వ్యర్థాలను వీధుల్లోకి తీసుకొచ్చిన వీధి కుక్కలు వాటిని రుచిగా భుజిస్తాయి. ఇదే అలవాటుగా మాంసం రుచి తెలిసిన వీధి కుక్కలు మనుషులను సైతం మాంసపు ముద్దలా గాయాలపాలు చేస్తున్నాయి. షాపు యజమానులు ఎంత జాగ్రత్తగా ఉన్నా వాటి పని అవి చేసుకుంటూ కడుపు నింపుకుంటున్నాయి. మిగతా రోజుల్లో మాంసం రుచి మరిగిన వీధి కుక్కలు చిన్నారులు, వృద్ధులపై దాడికి దిగి దాహాన్ని తీర్చుకుంటున్నాయి. మున్సిపల్ అధికారులు చికెన్, మాంసం షాపుల వద్ద బుధ, ఆదివారాల్లో సిబ్బందితో నిబంధనలు పెట్టిస్తే వీధి కుక్కలు స్వైర విహారం కొంత తగ్గవచ్చు.

చర్యలు తీసుకోవాలి



గత ఐదేళ్లుగా వీధి కుక్కల బెడద మున్సిపాలిటీలో ఉంది. ఈ విషయాన్ని మున్సిపల్ నాయకులు, అధికారులకు చెప్పాం. అప్పటి మందం నామమాత్రపు చర్యలు తీసుకుంటున్నారు. మూగజీవాలను హింసించడం తప్పే అయినా, ప్రజలను ఇబ్బంది పెట్టడం వల్ల ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి వారికి ఇబ్బందులు కాకుండా చూసుకోవలసిన బాధ్యత ఎంతైనా ఉంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వీధి కుక్కల బెడద నుంచి గజ్వేల్ మున్సిపాలిటీ కి విముక్తి కలిగించాలి.

- సర్దార్ ఖాన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు

వీధి కుక్కల చెర నుంచి విముక్తి కలిగించాలి



మున్సిపాలిటీలో వీధి కుక్కల స్వైర విహారాలు గతంలో కంటే చాలా పెరిగాయి. వాటి వీరంగానికి ఎంతోమంది అమాయకులు బలైపోయారు. ఇటీవల ఒకేరోజు హైదరాబాదులో నిజామాబాదు లో వీధి కుక్కల విధ్వంసంతి ఇద్దరు చిన్నారులు బలైపోవడం బాధాకరం. ఇలాంటి ఘటన చూసిన ప్రతివారం కంటతడి పెట్టాల్సిందే. వాటి కోపం ఉగ్రరూపం దాల్చి అమాయకుల ఉసురుతీస్తున్నాయి. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో ఇది కుక్కల బారినపడి గాయాల పాలైన బాధితులు ఎందరో ఉన్నారు. ఇప్పటికైనా నీది కుక్కల బాధనుండి శాశ్వత పరిష్కారం కోసం ఉన్నతాధికారులకు నివేదిక పంపి అమాయకులను కాపాడాలి.

- సందబోయిన ఎల్లయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి

నట్టల నివారణ మందు పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల కేంద్రంలో బుధవారం నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా రామాలయ సమీపంలోని గొర్ల షెడ్ వద్ద గొర్రె పిల్లలకు నట్టల నివారణ టీకా మందులు వేశారు. ఈ సందర్భంగా వెటర్నరీ ఈడీ రవికుమార్,వెటర్నరీ డాక్టర్ రాంరెడ్డిలు మాట్లాడుతూ ఈ నెల 28 వరకు నట్టల నివారణ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో నంగునూరు గ్రామ సర్పంచ్ చౌదుచర్ల మమత జయపాల్ రెడ్డి, ఎంపీటీసీ కోల సునిత మహేందర్ గౌడ్, సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్, యాదవ కుల సంఘం అధ్యక్షుడు సిరం రాజయ్య,నంగునూరు గొర్ల కాపరుల సొసైటీ చైర్మన్ ఉల్లి మల్లయ్య,యాదవ సంఘం సభ్యుడు ఆవుల పరశురాములు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కోల సతీష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేకులపల్లి వెంకటరెడ్డి, రచ్చ సిద్దు,బీఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి దేవులపల్లి కనకయ్య, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బాల పోచయ్య, నంగునూరు బీఆర్ఎస్ యూత్ విభాగం అధ్యక్షుడు గౌరబోయిన స్వామి, సిరం సోమయ్య,వెటర్నరీ హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నవ తెలంగాణ- దౌల్తాబాద్ : మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో బుధవారం సర్పంచ్ గడ్డమీద భాగ్య , ఎంపిటిసి బండారు దేవేందర్ గొర్రెలకు, మేకలకు నటల నివారణ మందులు వేశారు. పశువైద్యాధికారి డాక్టర్ రాజేంద్రరెడ్డి ,నర్సింలు, గొల్ల కాపర్లు బీరయ్య ,రాజు ,శీను, సాయిలు ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-బెజ్జంకి : మండల కేంద్రంతో పాటు బేగంపేట, తోటపల్లి గ్రామాల్లోని మూగజీవాలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్టు పశువైద్యాధికారి శ్రీకాంత్ రెడ్డి బుధవారం తెలిపారు.ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవిత,ఎఎంసీ చైర్మన్ రాజయ్య,మండలాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి హాజరయ్యారు.

మంజీరా పేరుతో భారీ మోసం



- జోరుగా నాసిరకం చేపల విక్రయాలు
- అనారోగ్యాలకు గురవుతున్న ప్రజలు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-పుల్కల్

ఉమ్మడి మెదక్ జిల్లాలోనే అతిపెద్ద సింగూరు ప్రాజెక్టును చూసేందుకు ఇతర జిల్లాల నుంచి ప్రతిరోజు వందలాది మంది వస్తూ పోతుంటారు. ఈ ప్రాజెక్టు మంజీర మంజీరా నదిలో పెరిగిన చేపలు తింటే కొన్ని రోగాలు దూరం అవడమే కాకుండా కంటి చూపు మెరుగుపడుతుందని ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు అధిక మొత్తంలో డబ్బులు చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. ఈ చేపలను ఆరగించిన ప్రజలు వివిధ రోగాల బారిన పడుతున్నారని.. ఇక్కడికి వచ్చిన పర్యాటకులు చెబుతున్నారు. అసలు విషయం ఏమిటంటే ప్రాజెక్టు వద్ద విక్రయించే చేపలు ఇక్కడ పుట్టి పెరిగినవి కావు. సంగారెడ్డి, హైదరాబాదు నగరాల్లో ఉన్న చెరువులలో, మురికి నీటిలో పెరిగిన చేపలను దళారులు ఆటోలలో ప్రాజెక్టు వద్దకు తీసుకొచ్చి అక్కడున్న వ్యాపారులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇవి మంజీర నదిలో పట్టిన చేపలని, వీటిని తింటే ఆరోగ్యానికి మంచిదని అక్కడి వ్యాపారులు పర్యాటకులకు మాయమాటలు చెప్పి కిలో రూ.200 నుంచి రూ.500 వరకు విక్రయిస్తున్నారు. అసలు విషయం తెలియక పర్యాటకులు ఆ చేపలను తిన్న తర్వాత కొందరికి వాంతులు విరోచనాలు, మరి కొందరికి వివిధ రకాల జబ్బులు రావడంతో ఇటీవల కొందరు పర్యాటకులు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఇక్కడి చేపలు తింటే ఉన్న రోగాలు పోవడం ఏమిటోగానీ కొత్త రోగాలు రావడం ఖాయమంటున్నారు. నకిలీ చేపలు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పర్యాటకులు కోరుతున్నారు.

సిద్దిపేటలో పొద్దు తిరుగుడు విత్తనాల కొనుగోలు కేంద్రం

నవ తెలంగాణ - సిద్దిపేట

పొద్దు తిరుగుడు పంట పండించిన రైతులకు మంత్రి హరీశ్ రావు శుభవార్త చెప్పారని, గురువారం సిద్దిపేట, గజ్వేల్ మార్కెట్ లలో కొనుగోలు కేంద్రాలను మంత్రి ప్రారంభిస్తారని సిద్దిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజిత వేణుగోపాల్‌రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ ప్రాంతం లో పొద్దు తిరుగుడు పండించే రైతులు ఎక్కువ ఉన్నరని, మంత్రి హరీశ్ రావునీ రైతులు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరగా, ఈ మేరకు మంత్రి సీఎం కేసీఆర్, వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి గజ్వేల్, సిద్దిపేట మార్కెట్ లో పొద్దు తిరుగుడు విత్తనాలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు అనుమతులు తెచ్చారని అన్నారు. పొద్దు తిరుగుడు విత్తనాల కొనుగోలు కేంద్రం అనుమతి తెచ్చిన మంత్రి హరీశ్ రావు కి కృతజ్ఞతలు తెలిపారు. నేడు 11:30 కి సిద్దిపేట మార్కెట్ యార్డ్ లో సిద్దిపేట కో ఆపరేట్ సొసైటీ ద్వారా కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానుందన్నారు. ప్రభుత్వం ఈ పంటకు క్వింటాకు రూ.6400 మద్దతు ధరగా ప్రకటించిందని, రైతులు కేంద్రానికి తీసుకొచ్చి లబ్ది పొందాలని కోరారు. 9 శాతం తేమ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పట్టాదారు పాసు పుస్తకం, బ్యాంకు ఖాతా, ఆధార్‌కార్డు ప్రతిని తీసుకురావాలన్నారు.

పదో తరగతి మోడల్ టెస్ట్‌ను జయప్రదం చేయండి



నవ తెలంగాణ- గజ్వేల్

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పదో తరగతి మోడల్ టెస్టు పోస్టర్‌ని గీతాంజలి కాలేజ్ కరెస్పాండెంట్ మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. అనంతరం కరస్పాండెంట్ మధుసూదన్‌రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రెడ్డమైన అరవింద్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలకి సిద్ధం అవుతున్న విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్టు మార్చి 1 న నిర్వహిస్తుందన్నారు. టాలెంట్ టెస్టు ను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవలన్నారు. పోరాటాలు, ఉద్యమాలు కాకుండా విద్యార్థుల ప్రతిభను గుర్తించడం లో కూడా ఎస్ఎఫ్ఐ ముందు వుంటుందన్నారు. జిల్లా స్థాయిలో ప్రైజ్ మనీ మండల స్థాయిలో బహుమతులు ఉంటాయన్నారు.విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉండాలనే లక్ష్యంతో ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్న టాలెంట్ టెస్టులో అధిక సంఖ్యలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు నాచారం శేఖర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదుల కుట్రలను తిప్పికొడదాం



నవతెలంగాణ కొండపాక

రెడ్ బుక్ డే సందర్భంగా భారత విప్లవ కెరటం భగత్ సింగ్ పుస్తకాన్ని సీఐటీయూ, సీపీఎం, జీపీ కార్యకర్తలందరూ పఠించాలని, మతోన్మాద, కార్పొరేట్ కుట్రలను తిప్పి కొట్టాలని, భగత్ సింగ్ కలలుగన్న స్వేచ్ఛా స్వాతంత్ర్యం, జన విముక్తి సాధించాలని సీపీఎం మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య పిలుపునిచ్చారు. బుధవారం రెడ్ బుక్ డే పురస్కరించుకొని సీపీఎం కార్యాలయంలో భారత విప్లవ కెరటం భగత్ సింగ్ అనే పుస్తకాన్ని పఠించారు. ఈ సందర్భంగా అమ్ముల బాల్ నర్సయ్య మాట్లాడుతూ అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య విభజన సృష్టిస్తున్న సందర్భంలో పౌరుల స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు ఆటంకాలను కల్పిస్తూ హక్కులను కాలరాస్తున్న పరిస్థితుల్లో భగత్ సింగ్ ఆలోచనల అధ్యయనం చేస్తున్నామన్నారు. మన దేశ మొట్టమొదటి మార్క్సిస్టు సిద్దాంత ఆలోచనపరులలో భగత్ సింగ్ ఒకరన్నారు. మతోన్మాదులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం అక్రమంగా భగత్ సింగ్ పేరును ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. చరిత్రను వక్రీకరించి తప్పుడు ప్రచారాలు చేయడానికి మతోన్మాదులు వెనకాడడం లేదన్నారు. దీన్ని తిప్పి కొట్టడంలో కమ్యూనిస్టులు ముందుండాలన్నారు. జయ ప్రభాకర్ పి శ్రీనివాస్ ఎన్ కళ డి సురేందర్ రాజు ఎల్లయ్య మల్లేశం వెంకటయ్య లచ్చ వ్వ నరసవ్వ రాజవ్వ వెంకటవ్వ తదితరులు పాల్గొన్నార.

నాలుగు లైన్ల రోడ్డు ఎప్పుడు వేస్తారో?

నవతెలంగాణ-దుబ్బాక

'దుబ్బాక ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్‌ను ఎప్పుడు ప్రారంభిస్తారు. పట్టణ కేంద్రంలో రూ.3.80 కోట్లతో నిర్మించ తలపెట్టిన వెజ్- నాన్ వెజ్ మార్కెట్ పనులు ఎందుకు మొదలుపెట్టలేరు. దుబ్బాక మండలం హబ్సిపూర్ అంబేద్కర్ చౌరస్తా నుంచి దుబ్బాక పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు నాలుగు లైన్ల రహదారి మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు దరఖాస్తులిచ్చినా ఎందుకు స్పందించడం లేదో చెప్పాలి' అని ఎమ్మెల్యే రఘునందన్ రావు డిమాండ్ చేశారు. కార్యక్రమాలకు తనను పిలవకున్నా సరే వీటిని ప్రారంభించేందుకు జిల్లా మంత్రి హరీశ్‌రావు దుబ్బాకకు రావాలని ఎమ్మెల్యే కోరారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దుబ్బాక అభివృద్ధి కోసం అడిగితే ఎమ్మెల్యే ఏం చేయలేదంటూ బద్నాం చేయడం సరికాదన్నారు. కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తనను విమర్శించడమే లక్ష్యంగా కొంతమంది పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. తనను ఎవరెంతగా తిట్టినా దుబ్బాక ప్రజల ఆశీస్సులతో గెలుస్తానని తెలిపారు.

దేవాలయ భూమిని కాపాడాలని ధర్నా



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని శభాష్ గూడెం గ్రామ శివారులో గల సర్వే నంబర్ 705/1/ఏలో గల శ్రీ వీరభద్ర స్వామి దేవాలయ భూమి ఆక్రమణకు గురి కాకుండా కాపాడాలని బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సర్పంచ్‌తో కలిసి గ్రామ ప్రజలు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ఎస్.కె.ఆరిఫాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ కొందరు దొంగ కాగితాలతో పట్టా చేయించుకుని అక్రమంగా కబ్జా చేయాలని చూస్తున్నారని తెలిపారు. భూమిని దేవాలయానికి చెందే విదంగా పట్టా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న, దేవాలయ కమిటీ చైర్మన్ జి. కనకయ్య, ఉప సర్పంచ్ కనకయ్య,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం



నవతెలంగాణ-కొండపాక

గ్రామీణ ప్రాంతాల్లో కనీస వసతులు కల్పించి పట్టణాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రైతుబంధు సమితి స్టేట్ కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్ అన్నారు. తిమ్మారెడ్డిపల్లి, గిరాయిపల్లి గ్రామాల లో బుధవారం సీసీరోడ్డు నిర్మాణం, మురికి కాలువల పనులకు సర్పంచులు సంజీవరెడ్డి, రవీందర్‌లతో కలిసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం నియోజకవర్గమైన గజ్వేల్ లో అన్ని గ్రామాల్లో కనీస వసతుల కల్పన కోసం పనులు జరుగుతున్నాయన్నారు. గిరాయిపల్లి లో 5 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులు, తిమ్మారెడ్డిపల్లి లో 5 లక్షల రూపాయల వ్యయంతో మురికి కాలువల నిర్మాణం పనులు జరుగుతున్నాయి. కార్యక్రమంలోబీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కనక రాములు, మాజీ ఉపసర్పంచ్ వంగ శ్రీనివాస్, స్వామి, కనుక సేన తదితరులు పాల్గొన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలంలోని రాజగోపాల్ పేట ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరి పాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కలెక్టర్ గా సంజన, డీఈఓగా సాహిత్య, డిప్యూటీ డీఈఓగా సుశాంత్, యంఈఓగా గాయత్రి, హెచ్ఎంగా మౌనిక, కాంప్లెక్స్ హెచ్ఎంగా సాయికృష్ణ మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద, ఉపాధ్యాయులు స్వరూప, రాణి ,విజయ రాణి, అనిత శ్రీదేవిలు పర్యవేక్షించారు.ముఖ్యఅతిథులుగా సర్పంచ్ ఎలా రాజేంద్ర, విద్యా కమిటీ చైర్మన్ ఎలా సాయిబాబ హాజరయ్యారు. బోధనలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలంలోని పలు పాఠశాలలను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. పదో తరగతి విద్యార్థుల జీవితాల్లో ఒక కీలక దశ అన్నారు. అందరూ ఉత్తమ ప్రతిభతో తీర్ణులు కావాలని సూచించారు. సిద్దిపేట జిల్లాను మంత్రి హరీష్ రావు కోరిన విధంగా రాష్ట్రంలోనే పదవ తరగతి ఫలితాల్లో ఈసారి కూడా ప్రథమ స్థానంలో నిలవాలన్నారు. జగదేవపూర్ ,చాట్లపల్లి, వట్టిపల్లి ,మునిగడప, గొల్లపల్లి, కేజీబీవీని ఆయన సందర్శించారు. పలు పాఠశాలల్లో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసి విద్యా పురోగతి మరియు మౌలిక వసతులు అభివృద్ధి మన ఊరు మనబడి గూర్చి సమీక్ష నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు రహీం, పీఆర్టియు జిల్లా అధ్యక్షుడు శశిధర్ శర్మ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ఉన్నత పాఠశాలను సందర్శించిన ట్రైనీ కలెక్టర్



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం లోని నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ట్రైని కలెక్టర్ ఫైజా అహ్మద్ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించి వారిని ప్రత్యేకంగా అభినందిచారు. 10వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మితమైన ఆహారం తీసుకుంటూ ఏకాగ్రత శ్రద్ధతో చదివి గతంలో మాదిరిగానే మంచి మార్కులు సాధించి ట్రిబుల్ ఐటీలో ఇంకా ఎక్కువమంది అర్హత సాధించాలన్నారు. వాలీబాల్ క్రీడా మైదానానికి వచ్చి ఏడవ తరగతి చదువుతున్న అక్షరను ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల టెన్నికాయిట్ జాతీయ స్థాయి క్రీడాకారుడు గెల్లు పవన్ ను, విద్యార్థులను జాతీయ స్థాయిలో తర్ఫీదు ఇస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు రాజ్ కుమార్ ను అభినందించారు. సైన్సు, కంప్యూటర్ ల్యాబ్ లను సందర్శించి ప్రశంసించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందము ట్రైనీ కలెక్టర్ ను ఘనంగా సన్మానించారు.ఇంచార్జి ఎంపీడీవో వేణుగోపాల్, స్థానిక సర్పంచ్ అజీజ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సందరి యాదగిరి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివకుమార్ పుట్టినరోజు వేడుకలు



నవ తెలంగాణ - సిద్దిపేట

వాసవీక్లబ్ రీజియన్ చైర్మన్ పుల్లూరు శివకుమార్ పుట్టినరోజు సందర్భంగా మున్సిపల్ గోశాలలో గో సేవ, అనంతరం అభయజ్యోతి మానసిక వికలాంగుల విద్యాలయంలో అన్నదానం చేయడం జరిగిందని క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ పుల్లూరు శశాంక్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పాత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వాటర్ ట్యాంకు బహుకరించడం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల(పారుపల్లి విద్యాలయంలో) టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు, దివ్యాంగులకు గొడుగులు పంపిణీ చేసినట్లు తెలిపారు. రీజియన్ చైర్మన్ పుల్లూరు శివకుమార్ , వాసవి క్లబ్స్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్, తోడుపునూరి కృష్ణవేణి, అర్వపల్లి హరికిరణ్, కార్యదర్శులు చకిలం రవి, కొమరవెల్లి కల్పన, చొక్కారపు శ్రీధర్, ట్రెజరర్ తిమ్మిశెట్టి విజయలక్ష్మి, పిఆర్ఓ అయిత శంకర్, మాంకాల సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

కొండపోచమ్మ ఆలయ హుండీ లెక్కింపు



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిధిలోని తిగుల్ నర్సాపూర్ గ్రామంలో గల శ్రీ కొండపోచమ్మ ఆలయ అమ్మవారి 34 రోజుల హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. భక్తులు అమ్మవారికి సమర్పించిన ఆదాయం రూ.9,59,357 వచ్చింది. ఈ సందర్భంగా చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, ఈఓ మోహన్ రెడ్డి మాట్లాడుతూ భక్తులు అమ్మవారిపై గల నమ్మకం తో అమ్మవారి ఆశీస్సులు పొందుతున్నారు అన్నారు. ఆలయ పరిసరాల్లో అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ రాజితరమేష్, ఎంపీటీసీ ల ఫోరమ్ మండల అధ్యక్షులు కావ్యాదర్గయ్య, సూపరింటెండెంట్ శివరాజ్,ఆలయ సిబ్బంది వెంకట్ రెడ్డి, కనకయ్య, టీఆరెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు స్వామి, ఆలయ అర్చక బృందం పాల్గొన్నారు.



మహిళా డ్వాక్రా గ్రూప్ సమైక్య భవనాన్ని నిర్మించాలి



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల కేంద్రంలో మహిళా డ్వాక్రా గ్రూప్ సమైక్య భవనాన్ని నిర్మించాలని జెడ్పీటీసీ కుమార్ గౌడ్‌కు మహిళా మండలి గ్రూప్ సభ్యులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల కేంద్రంలో మహిళా డ్వాక్రా గ్రూప్ భవనం లేకపోవడంతో ప్రతీనెల సమావేశం ఏర్పాటు చేసుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి త్వరలో పక్క భవనం ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని జెడ్పీటీసీని కోరారు. ఇందుకు జెడ్పీటీసీ స్పందిస్తూ.. ఈ సమస్యను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి.. మండల సమైక్య పక్క భవనం త్వరలో నిర్మించే విధంగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ నరసింహారెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నూతన వస్త్రధారణ వేడుకలో పాల్గొన్న ప్రముఖులు



నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని మాసన్‌పల్లి గ్రామానికి చెందిన గంగాధర్ సెట్ మనుమళ్ల నూతన వస్త్రధారణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ వేడుకలో టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ పట్ల సంజీవరెడ్డి, డీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సురేష్ సెట్కార్ తనయుడు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షేట్కార్ వేర్వేరుగా పాల్గొని.. చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారిని శాలువాతో గంగాధర్ సెట్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజిరెడ్డి, ఎంపీటీసీ సిద్దారెడ్డి, మాలదొడ్డి తుకారాం, ఈశ్వరప్ప మాజీ సర్పంచ్, మాలదొడ్డి తుకారాం, చిన్నరి వినోద్, బి.రాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలు కప్పిపుచ్చుకునేందుకే.. అసంపూర్తి ఇండ్ల డ్రా

నవతెలంగాణ-జహీరాబాద్



అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి చేసిన అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకే గుట్టుచప్పుడు కాకుండా.. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు డ్రా తీయడానికి కుట్రపన్నుతున్నారని టీపీసీసీ నాయకులు వై నరోత్తం ఆరోపించారు. సదరు ఇండ్లను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. జహీరాబాద్ పట్టణంలో డబుల్ బెడ్ రూమ్‌ల కోసం నిరుపేదల నుంచి 2 సార్లు దరఖాస్తులు తీసుకోగా.. సుమారు 25,000 దరఖాస్తులు వచ్చాయన్నారు. పూర్తి అయిన వాటిలో 312 ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించారన్నారు. అందులోనూ అన్నీ అవకతవకలే జరిగాయని.. అధికారులు, అధికార పార్టీ నేతలు ఇండ్లను అమ్ముకున్నారని ఆరోపించారు. ఇప్పుడు హొతి(కే)లో సుమారు 660 ఇండ్లు ఉన్నా.. అవి నేటికి పూర్తి కాలేదన్నారు. అయితే ఆ అసంపూర్తి ఇండ్లనే లాటరీ పద్దతిలో కేటాయించుటకు అధికారులు దొడ్డి దారిన ప్రయత్నాలు చేస్తునానరని.. దీన్ని బట్టి ఈ ఇండ్లు కూడా అమ్ముకున్నట్టు అర్థం అవుతున్నదన్నారు. ప్రభుత్వానికి ఏమాత్రం చిత్త శుద్ధి ఉన్న మొత్తం ఇండ్ల నిర్మాణాలు పూర్తి అయిన తర్వాత.. అర్హులైన వారికే ఇండ్లను కేటాయించా లన్నారు. అలాగే ఎంపిక చేసిన వారి జాబితాను ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రచురించాలని డిమాండ్ చేశారు. నాయకులు యం.మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పి.నాగిశెట్టి, ఎంపీటీసీ సుదర్శన్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు మైనోద్దీన్, పీఏసీఎస్ డైరెక్టర్ జెట్టప్ప, శ్రీకాంత్,చెంగల్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాది సురేందర్‌పై దాడి చేసిన దుండగులను శిక్షించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

న్యాయవాది సురేందర్‌పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాది ఎస్. సురేందర్ పై దుండగుల దాడిని ఖండిస్తూ.. బుధవారం సంగారెడ్డి బార్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించి కోర్ట్ ఆవరణలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సురేందర్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వారన్నారు. న్యాయవాదులపై రోజురోజుకీ దాడులు పెరుగుతున్నా యని దీని అరికట్టేందుకు న్యాయవాదుల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి.శ్రీనివాస్ కె.ఆంజనేయులు, నాగిశెట్టి, రాములు, రాజశేఖర్ రెడ్డి, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-జోగిపేట



జోగిపేట పట్టణానికి చెందిన మంగలి సత్యనారాయణకు రూ.60 వేలు, శ్రీనివాస్‌కు రూ.60 వేలు, హైదర్ అలీకి రూ.40 వేలు చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కాగా.. బుధవారం స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సార శ్రీధర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ నాయకులు అనిల్ రాజ్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో నిర్మించిన టవర్‌ను తొలగించాలి



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పరిధిలోని బస్టాండ్‌లో నిర్మించిన ఎయిర్టెల్ టవర్‌ను వెంటనే అక్కడి నుంచి తొలగించాలని ఐదో వార్డు కౌన్సిలర్ రజియా బేగం ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, ప్రజలు బుధవారం నిరసన తెలిపారు. అనంతరం ర్యాలీగా వెళ్లి.. పురపాలక సంఘం మేనేజర్ ఉమేందర్ సింగ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో ఎయిర్టెల్ టవర్ ఉండడంతో.. చుట్టూ ముట్టు ఇండ్లలో కాకుండా బస్టాండుకు వచ్చే ఆయా గ్రామాల ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. అధికారులు గమనించి టవర్‌ను తొలగించాలని కోరారు.

కాంగ్రెస్ గూటికి క్రాంతి సేన సభ్యుడు

నవతెలంగాణ-వట్‌పల్లి



మండలంలోని మేడికుంద గ్రామానికి చెందిన క్రాంతిసేనా సభ్యుడు, బీఆర్ఎస్ కార్యకర్త గాండ్ల వినోద్‌కుమార్ త్వరలోనే కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో చైర్మెన్ దామోదర సమక్షంలో పార్టీలో చేరేందుకు రెండ్రోజుల క్రితం వెంకట కాజా దర్గాలో ఉత్సవాలకు హాజరైన దామోదర రాజనర్సింహ ను వినోద్ కుమార్ కలుసుకున్నారు. కాగా త్వరలోనే అధికారికంగా కాంగ్రెస్ కండువాను కప్పుకోనున్నట్టు వినోద్ కుమార్ తెలిపారు. ఆందోల్ నియోజకవర్గ ప్రస్తుత ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌కు 2018 ఎన్నికల్లో టికెట్ వచ్చిన నాటి నుండి.. ఆయన విజయం సాధించే వరకూ ఎంతో కష్టపడ్డానని.. అయినప్పటికీ బీఆర్ఎస్‌లో సరైన గుర్తింపు లభించకపోవడంతో పార్టీని వీడనున్నట్టు ఆయన చెప్పారు. నియోజకవర్గంలో అభివృద్ధి కూడా ఆశించినంత జరగలే దన్నారు.ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడలతో పార్టీపై విరక్తి చెంది పార్టీ మారుతున్నానన్నారు. ఎమ్మెల్యే అనుచరుడు, అగ్రకులానికి చెందిన వ్యక్తి చెప్పిన మాటలు వినడం వల్లనే ఎమ్మెల్యే ఇతరులను పట్టించుకోవడం లేదన్నారు. మరికొన్ని రోజులలో బీఆర్ఎస్ నుంచి వలసలు జోరుగా సాగుతాయని.. తాను కూడా 25 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్టు తెలిపారు.

స్నేహితుని కుమారుడి వైద్యం కోసం రూ.51 వేలు సాయం



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మాణిక్యం కుమారుడు రోహిత్ జనవరి 16న కారు ఆక్సిడెంట్లో తీవ్రంగా గాయపడగా.. వెన్నెముక దెబ్బ తిన్నది. అప్పటినుంచి అతను మంచానికే పరిమితం అయ్యాడు. ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్న మాణిక్యం పరిస్థితిని గమనించి.. అతని 1993వ బ్యాచ్ పదో తరగతి మిత్ర బృందం సభ్యులు వడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మరికొంతమంది కలిసి రూ.51వేల ఆర్థిక సాయాన్ని మాణిక్యానికి అందజేశారు. కాగా ఇప్పటికే అతని వైద్య చికిత్సల కోసం సుమారు రూ.6 లక్షలు ఖర్చు చేసినట్టు మాణిక్యం వాపోయాడు. ఆటో నడుపుతూ తన కుటుంబాన్ని పోషించే తనకు ఇది చాలా భారంగా ఉందని, ఫిజియోథెరపీ చికిత్స కోసం నెలకు సుమారు రూ.60 వేలు ఖర్చు అవుతుందని మిత్రులతో ఆవేదన వ్యక్తం చేశాడు.

ఇష్టారీతిన వాహనాల పార్కింగ్

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేట పట్టణంలో నిత్యం రద్దీగా ఉండే వ్యాపార సముదాయం గల శాస్త్రి రోడ్‌లో కొందరు ఇష్టారీతిన అస్తవ్యస్తంగా వాహనాలను నిలుపుతున్నారు. దీంతో పాదాచారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసలే రోడ్డు అక్కడక్కడ గుంతలమయంగా ఉన్నదని.. దీనికితోడు రోడ్లపైనే వాహనాలు నిలిపడంతో నానా అవస్థలు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి.. సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

ఉల్లితో కన్నీరు



ఘాటుకు కాందదోయ్.. ధరల్లేక

- క్వింటాకు రూ.600 నుంచి 1000 లోపే..
- పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతన్నల ఆవేదన

నవతెలంగాణ-వట్‌పల్లి

ఉల్లి ధర మార్కెట్‌లో వినియోగదారులకు చుక్కలు చూపిస్తుంటే.. అది సాగు చేసిన రైతు మాత్రం కనీస మద్దతు ధర లేక అల్లాడిపోతున్నాడు. గతేడాది చివరలో ఉల్లికి మంచి ధర పలకడంతో.. ప్రస్తుతం రైతులు అప్పటికంటే అధికంగా ఉల్లిని సాగు చేశారు. కానీ ధరలు అప్పుడున్న దాంట్లో సగం కూడా లేకపోవడంతో.. రైతన్న తీవ్ర నిరాశకు గురవుతున్నాడు. అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టామని.. ఇప్పుడున్న ధరలతో కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని వాపోతున్నాడు. ప్రభుత్వమే మద్దతు ధర కల్పించి ఉల్లి రైతును ఆదుకోవాలని కోరుతున్నారు.

వ్యవసాయ అధికారుల లెక్కల ప్రకారం.. గతేడాది మండలంలో 300 ఎకరాల్లో ఉల్లి పంటను రైతులు సాగు చేశారు. అయితే గత అక్టోబర్, నవంబర్ నెలల్లో ఉల్లి పంటకు మంచి ధర పలికింది. హైదరాబాద్‌లోని మలక్‌పేట్ మార్కెట్‌లో క్వింటా రూ.2000 నుంచి రూ.3000 వరకు పలికింది. దీంతో ఉల్లిసాగు చేస్తే మంచి లాభాలు వస్తాయని ఆశపడ్డ మండల రైతులు ప్రస్తుతం ఆ సాగును డబుల్ చేశారు. ఈ ఏడాది 500 ఎకరాల పైచిలుకులోఉల్లిని సాగు చేశారు. కానీ ధర మాత్రం అమాంతం కిందకు పడిపోయింది. నేడు క్వింటాకు రూ.600 నుంచి 1000 లోపే పలుకుతున్నది. దీంతో పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని అన్నదాత ఆవేదన చెందుతున్నాడు.

ఎకరా సాగుకు రూ.50 వేల పైచిలుకే ఖర్చు..

ఒక ఎకరా పొలంలో ఉల్లిని సాగు చేయాలంటే రూ.50వేల పైచిలుకే ఖర్చు అవుతున్నదని రైతులు చెబుతున్నారు. ఉల్లి సాగు చేసే ముందు రెండుసార్లు దుక్కి దున్నడం, నారు మడులు సిద్ధ చేయడం, నాటుతోపాటు చీడ పురుగుల నివారణకు మందుల వాడకం, కలుపు తీతలు, కోతకు కూలీల ఖర్చు, రవాణా ఖర్చు లాంటి వాటితో పెట్టుబడులు రూ.50 వేలు దాటుతున్నాయని వాపోతున్నారు. దీనికి తోడు హైబ్రిడ్ ఉల్లిని సాగు చేస్తే.. మంచి దిగుబడులు వస్తాయనే ఆశతో కొందరు రైతులు అధిక ధరకు విత్తనాలు తెచ్చి సాగు చేశారు. పంచగంగ విత్తనాలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్నది. నారాయణఖేడ్, బీదర్, మహారాష్ట్ర, పిట్లం, బాన్సువాడ, గుల్బర్గా తదితర ప్రాంతాల నుంచి కిలోకి రూ.1500 చెల్లించైనా ఈ విత్తనాలను రైతులు కొనుగోలు చేశారు. అయితే దిగుబడి మంచిగా వచ్చినప్పటికీ.. ధరలు మాత్రం రైతన్నకు కంటనీరు తెప్పిస్తున్నాయి. గతంలో ఉన్న దాంట్లో కనీసం సగం కూడా ధర పలకడం లేదని అన్నదాత తీవ్ర ఆందోళనకు గురవుతున్నాడు. గత ఇరవై రోజులు నుంచి ధరలు మరింత తగ్గుతున్నాయని ఉల్లి రైతులు వాపోతున్నారు.

పెట్టుబడి కూడా వచ్చేటట్టు లేదు..



నాకు ఉన్న ఒక ఎకరా వ్యవసాయ భూమిలో ఉల్లి పంట వేశాను. అధిక దిగుబడులు వచ్చేందుకు సేంద్రియ ఎరువులతోపాటు కొన్ని రసాయన ఎరువులను కూడా మోతాదును బట్టి వాడాల్సి వచ్చింది. మొత్తంగా దుక్కి దున్నిన నుంచి పంట చేతికి వచ్చేవరకు రూ.50 వేల పైచిలుకు పెట్టుబడి ఖర్చులే వచ్చాయి. కానీ నేడు మార్కెట్లో ధర మాత్రం చాలా తక్కువగా ఉన్నది. ఈ ధరకు విక్రయిస్తే.. పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి కనబడడం లేదు. ప్రభుత్వం ఉల్లికి మద్దతు ధర ప్రకటించి నా లాంటి రైతులను ఆదుకోవాలి.

-విట్టల్ నాయక్, ఉల్లి రైతు (మెడికుంద)



నూతన ఆలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు మండల పరిధిలోని పాటి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో బుధవారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ముఖద్వారంలో నిర్మించిన స్వాగతం తోరణాన్ని ప్రారంభించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన్ను గొంగడి కప్పి, గొర్రె పిల్లనిచ్చి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారన్నారు. నూతన దేవాలయాలతో పాటు పురాతన ఆలయాల జీర్ణోద్ధరణకు తన వంతు సహకారం అందిస్తున్నామని తెలిపారు. సర్పంచ్ లక్ష్మణ్, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్,బి ఆర్ ఎస్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు స్వామి గౌడ్, భూపాల్ రెడ్డి,ఆలయ కమిటీ అధ్యక్షుడు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం

నవతెలంగాణ-రామచంద్రాపురం

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం బీహెచ్‌ఈఎల్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ తృతీయ ద్వై వార్షిక జిల్లా మహాసభలకు ఎమ్మెల్యే జీఎంఆర్, శాసనమండలి మాజీ చైర్మెన్ భూపాల్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీహెచ్‌ఈఎల్‌లో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన ఉద్యోగులందరికీ పెన్షన్ అందించేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పెన్షనర్ల సంక్షేమం ఖర్చుల కోసం గతంలో ఐదు లక్షల రూపాయల విరాళం అందించడం జరిగిందని, ఈ సంవత్సరం సైతం మరో ఐదు లక్షల రూపాయలు అతి త్వరలో అందిస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేటర్లు సింధు ఆదర్శ్‌రెడ్డి, పుష్ప నగేష్, పెన్షనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణ మూర్తి, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం భారతీ నగర్ డివిజన్ పరిధిలోని ఎల్‌ఐజీలో ఫెయిత్ టెంపుల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిలువ జయంతోత్సవాలను ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించారు.

పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

- రాష్ట్రంలో జిల్లానే ప్రథమ స్థానంలో నిలిచేలా సమిష్టిగా కృషి చేయాలి
- ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలి
- ఉద్యోగ బాధ్యతను, కర్తవ్యాన్ని మరవొద్దు
- ఉపాధ్యాయులకు, సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచనలు



నవతెలంగాణ-సంగారెడ్డి

పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, ఆయా అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో పదో తరగతి విద్యా బోధన, ప్రత్యేక తరగతుల నిర్వహణ, విద్యార్థులకు స్నాక్స్ అందించడం, క్యాటరింగ్, నాణ్యత గల ఆహారం అందించడం, పర్యవేక్షణ, తదితర అంశాలపై ఎంఈఓలు, ఉన్నత పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, వసతి గృహాల సంక్షేమ అధికారులు, సరకుల రవాణా కాంట్రాక్టర్లు తదితరులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతిలో వందశాతం ఫలితాలు సాధించేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయా లని కోరారు. ఎస్-ఎస్‌సి ఫలితాల్లో జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉండాలని మంత్రి ఆకాంక్షించారన్నారు. ప్రతి ఒక్కరు తమ ఉద్యోగ బాధ్యతను, కర్తవ్యాన్ని మరవొద్దన్నారు. విద్యార్థి భవిష్యత్తుకు పదవ తరగతి పునాది లాంటి దన్నారు. సబ్జెక్టు టీచర్లు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో టీంగా పనిచేస్తే అనుకున్న ఫలితాలు వస్తాయన్నారు. ప్రస్తుత సంవత్సరం 6 పేపర్లలో పరీక్షలు నిర్వహిస్తున్నందున, దానికి తగిన విధంగా విద్యార్థులను సిద్ధం చేయాలని, ప్రతి పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రతి రోజూ ఉదయం సాయంత్రం తమ తమ నిర్దేశిత సమయాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. స్నాక్స్ కొరకు ఒక్కో విద్యార్థికి పదిహేను రూపాయల చొప్పున ప్రభుత్వం ఇస్తున్నదని ,మంచి స్నాక్స్ ఇవ్వాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆయా సబ్జెక్టులలో విద్యార్థుల బోధన విషయంలో సబ్జెక్టు టీచర్ల పాత్ర కీలకమ న్నారు. వారందరినీ యూనిట్‌గా పని చేయించే బాధ్యత హెచ్‌ఎంలదని పేర్కొన్నారు. ప్రతీ విద్యార్థి ఫలితాలపై ఉపాధ్యాయులు అవగాహన కల్గి ఉండాలన్నారు. పిల్లల చదువు విషయంలో తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు అడిగి తెలుసు కోవాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం ఫలితాలు వస్తాయన్న ధీమా, విశ్వాసం ప్రజలకు కలిగించాలన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీలు, వసతి గృహాలలో ఆయా విద్యార్థుల చదువు విషయమై సంబంధిత ప్రిన్సిపల్స్, వసతి గృహాల సంక్షేమాధికారులు, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవా లన్నారు.వసతి గృహాలలో నూటికి నూరు శాతం ఫలితాలు రావాలని, లేనట్లయితే ఆయా సబ్జెక్టు టీచర్, వసతి గృహ సంక్షేమ అధికారిపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. వసతి గృహాలలో విద్యార్థుల చదువు తీరుతెన్నులపై జిల్లా సంక్షేమ శాఖల అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థులకు భోజనం సరిగ్గా పెట్టకపోతే సహించబోమని హెచ్చరించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతగా ఉండాలని, మెనూ ప్రకారం అందించాలన్నారు. బ్రాండెడ్ సరుకులు ఉండాలని, సప్లయర్స్ సరియైన సరుకులు సరఫరా చేయాలన్నారు. సరకులు,భోజనం నకు సంబంధించిన విషయంలో పర్యవేక్షణ విధిగా ఉండాలన్నారు. అనంతరం పదో తరగతి ఫలితాలు వంద శాతం సాధించడానికి సమిష్టిగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేష్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, ఆర్‌సిఓలు, ఎంఈఓలు, వసతి గృహ సంక్షేమ అధికారులు, ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ, మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్, తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార సముదాయాలకు నిలయంగా జహీరాబాద్



నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్రంలోనే వ్యాపార సముదాయాలకు జహీరాబాద్ కేంద్ర బిందువుగా మారిందని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. జహీరాబాద్ పట్టణంలో అల్లాడి వీరేశం వస్త్ర షోరూం పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్ణం జువెల్లర్స్‌ను హరి కృష్ణ గ్రూప్ ఎండి ఘన్ శ్యామ్ ధోలకియాతో రిబ్బన్ కట్ చేసి బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దాదాపు 70 ఏండ్లుగా వ్యాపార రంగాల్లో అల్లాడి వారి కుటుంబం నమ్మకంగా ఉంటూ ప్రజల మన్ననలు పొందిందని.. నేడు మరో నూతన వ్యాపారానికి బీజం వేయడం శుభసూచికమన్నారు. జహీరాబాద్‌తో పాటు జిల్లా ఇతర రాష్ట్రాల్లో కూడా శాఖలను ఏర్పాటు చేసి ఎంతోమందికి అల్లాడి కుటుంబం ఉపాధి కల్పిస్తున్న దన్నారు. హరికృష్ణ జ్యువెలర్స్ ఎం.డి ఘన్‌శ్యామ్ డోలకియా మాట్లాడుతూ.. తమ సంస్థ నమ్మకంతోనే దేశ విదేశాల్లో విస్తరించిందన్నారు. హైదరాబాద్, జహీరాబాద్, బెంగళూరు లాంటి అనేక ప్రాంతాల్లో సుమారు 3000 షోరూంలు నిర్వహించడం జరుగు తుందన్నారు. 1992లో ప్రారంభం అయిన తమ సంస్థ దేశ విదేశా ల్లో ప్రజల నమ్మకాన్ని పొంది అంచలంచెలుగా ఎదగడం జరుగు తుందఅన్నారు. ప్రస్తుతం తమ షోరూమ్‌ల్లో వజ్రాల కంపెనీలో 9,000 మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారన్నారు. తన సంస్థ సీఎస్ఆర్‌లో భాగంగా జహీరాబాద్ పట్టణ అభివృద్ధికి రూపాయలు ఐదు లక్షలు కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్ మాట్లాడుతూ.. నేడు ఉమ్మడి మెదక్ జిల్లాలోనే వస్త్ర వ్యాపార రంగంలో పేరు ప్రఖ్యాతలుగాంచిన అల్లాడి కుటుంబం వజ్రాల వ్యాపారంలోకి అడుగుపెట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర యూత్ లీడర్ మహమ్మద్ తన్వీర్ మాట్లాడుతూ.. జహీరాబాద్‌తో పాటు హైదరాబాద్ విజయవాడ లాంటి పట్టణ ప్రాంతాల్లో అల్లాడి కుటుంబం వస్త్ర వ్యాపారంలో పేరు ప్రఖ్యాతలు గాంచిందన్నారు. అదే మాదిరిగా బంగారం వ్యాపారంలో కూడా పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని.. తక్కువ ధరలకు నాణ్యమైన సరులను జహీరాబాద్ ప్రజలకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్, డిస్ట్రిక్ట్ డీసీసీబీ డైరెక్టర్ కిషన్ పవర్, ఆత్మ కమిటీ చైర్మన్ పెంట రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ గుండప్పా, మాజీ మున్సిపల్ చైర్మెన్‌లు మొహమ్మద్ తాంజీం, మహంకల్ సుభాష్, ముర్లికృష్ణ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మొహివుద్దిన్, మాజీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ యాకూబ్, రైతు సమన్వయ అధ్యక్షులు తాజుద్దీన్, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్‌లు తదితరులు పాల్గొన్నారు.



ఊరడమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో దామోదర్ రాజనర్సింహ

నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని షాద్‌నగర్(గట్‌పల్లి)లో సర్పంచ్ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఊరడమ్మ విగ్రహ ప్రతిష్టాపనకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఉపముఖ్యమంత్రి, తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో చైర్మెన్ దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. ఈనెల 24 వరకు జాతర ఉత్సవాలు పురస్కరించుకొని వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమేష్ జోషి, మున్నూరు కిషన్, నాగయ్య, దిగంబరావ్, మైపాల్ రెడ్డి, విష్ణు, సంగమేశ్వర్, కిష్టయ్య తదితరులు ఉన్నారు.

కేంద్ర బడ్జెట్ పూర్తిగా ప్రజావ్యతిరేకం

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-సంగారెడ్డి

2023-24 సంబంధించి కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇటీవలే ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజావ్యతిరేకంగా ఉన్నదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.జయరాజు అన్నారు. ఈ బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ బుధవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి.. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. రూ.45,03,097 కోట్లతో 2023-24కు గాను కేంద్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టి.. పేదలులేని భారత్‌ను ఏర్పాటు చేయడానికి ఈ బడ్జెట్ దోహదపడుతుందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ బడ్జెట్‌లో దారిద్ర్య నిర్మూలనకు ఉపయోగపడే పథకాలతో పాటు, ఉత్పత్తి రంగానికి దోహదపడే కేటాయింపులే జరగలేదన్నారు. తక్షణమే బడ్జెట్‌లో సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాల పరిహారం, స్థానిక సంస్థల నిధులు, మున్సిపాల్టీలకు ఇచ్చే నిధులు, ఉన్నత విద్య, ఆరోగ్యం తదితర రంగాలకు కేంద్రం నుంచి రావాల్సిన నిధుల్లో రాష్ట్రానికి కోత పెట్టారన్నారు. రాష్ట్రంలో సాగునీటి వనరులకు నిధులు ఇవ్వాలని కోరినప్పటికీ నిరాకరించిందన్నారు. రాష్ట్రానికి మంజూరు చేసిన రైల్వేలైన్లకు నిధుల కేటాయింపు తగ్గించారన్నారు.. ఈ బడ్జెట్లో రూ.10,79,971 కోట్లు



(24శాతం) వడ్డీల కిందనే చెల్లిస్తున్నారని, స్వదేశీ, విదేశీ అప్పులు కలిసి రూ.137లక్షల కోట్లకు చేరుకున్నట్టు ఎకనమిక్ సర్వే తెలుపుతున్నదన్నారు. 2025 నాటికి 5 ట్రిలియన్ డాలర్ల దేశ స్థూల ఉత్పత్తిని సాధిస్తామని మోడీ అనేక సార్లు ప్రకటించారని, ఈ స్థితిలో దేశాభివృద్ధి ఎలా సాధ్యం అవుతుందని ప్రశ్నించారు. ఉపాధిహామీకి 2022-23లో రూ. 89,400 కోట్లు కేటాయించగా, ఈ బడ్జెట్లో రూ.60,000 కోట్లకే పరిమితం చేశారన్నారు. గ్యాస్ పై సబ్సిడీని తగ్గించారని, ఆకలి కేకలు సృష్టిస్తున్నారన్నారు. మోడీ ప్రజా వ్యతిరేకాల విధానాల పైన దేశ వ్యాప్తంగా పోరాట నిర్వహిస్తామన్నారు. మోడీ ప్రభుత్వం ఆలోచించి ప్రజలకు అనుకూల నిర్ణయాలు చేయాలన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యులు బి.మల్లేష్, కే.రాజయ్య, జి.సాయిలు జిల్లా నాయకులు యాదవ రెడ్డి, యాదగిరి, రాజయ్య, అశోక్, షబ్బీర్, నరసింపరెడ్డి, బాబురావు, రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- శ్రీకాకుళం సంక్షేమ సంఘం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన
- సొంత నిధులతో 450 గజాల స్థలం అందజేత

నవతెలంగాణ-పటాన్‌చెరు

కులం, మతం, వర్గం, ప్రాంతం తేడా లేకుండా నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం ఇంద్రేశం గ్రామ పరిధిలో సొంత నిధులతో కొనుగోలు చేసిన 450 చదరపు గజాలలో నిర్మించ తలపెట్టిన శ్రీకాకుళం సంక్షేమ సంఘం సామాజిక భవన నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరొందిన పటాన్‌చెరు నియోజకవర్గంలో దేశంలోని 28 రాష్ట్రాల ప్రజలతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాల ప్రజలు స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారన్నారు.వారందరినీ కన్నబిడ్డల వలె చూసుకుంటున్నామని



తెలిపారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు శ్రీకాకుళం జిల్లా వాసులకు 450 గజాల స్థలాన్ని కొనుగోలు చేసి అందించడం జరిగిందని గుర్తు చేశారు. ఇందులో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు.శుభకార్యాలకు, సమావేశాలకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు. అన్ని వర్గాల ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ కు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్,ఇంద్రేశం సర్పంచ్ నర్సింలు, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఉపస ర్పంచ్ బండి శంకర్,సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన సతీష్ రెడ్డి



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని శ్రీ రేణుకా మాత ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి జిల్లా మత్స్యశాఖ మాజీ చైర్మన్ బాల్ నరసయ్య తనయుడు అశ్వంత్ వివాహం బుధవారం జరిగింది. ఈ వివాహ వేడుకకు తెలంగాణ ఉద్యమ నేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సన్నితుడు, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే దివంగత సోలిపేట రామలింగారెడ్డి తనయుడు సోలిపేట సతీష్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. బీఆర్ఎస్ దుబ్బాక నాయకులు రాక్యం శ్రీరాములు, డిసిసిబి డైరెక్టర్ బక్కి వెంకయ్య, చిట్టాపూర్ గ్రామ సర్పంచ్ రాజయ్య, పిఎస్ సిఎస్ కైలాసం, జీడిపల్లి రవి,చింతల కృష్ణ,రాక్యం రామస్వామి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణకు కృషిచేయండి



నవతెలంగాణ- కొల్చారం

మొక్కల సంరక్షణకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్‌తో కలిసి నర్సాపూర్ వెళ్తున్న క్రమంలో కొల్చారం జాతీయ రహదారిపై కారు దిగిన కలెక్టర్ రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను పరిశీలించారు. అనంతరం వేసవిదృష్ట్యా మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఏపీఓ మహిపాల్ రెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.



నిరుపేద వధువుకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-చేగుంట

మండలంలోని చెట్ల తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం నరసయ్య, గోపమ్మల దంపతుల కూతురు పెంటమ్మ వివాహానికి మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం బీఆర్ఎస్ నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి సౌజన్యంతో రూ.5000 ఆర్థిక సాయాన్ని గ్రామ అధ్యక్షుడు బి. సురేష్, ఆకుల మల్లేశం, మదర్ హుస్సేన్‌లు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అశోక్, బాబు, దాస్, డి .రాజు, తదితరులు పాల్గొన్నారు.



నిజాంపేట మండల మహిళా సమాఖ్య సమావేశం

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షురాలు అక్కల జ్యోతి అధ్యక్షతన బుధవారం మండల మహిళా సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ.. మహిళా సంఘాల సభ్యులకు ప్రధానమంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ స్కీం ద్వారా 35శాతం సబ్సిడీ తో కొత్త ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్, ఉన్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను అభివృద్ధి చేసుకొనే వారికి రుణాలు పొందే అవకాశం ఉందన్నారు. ఈ రుణాలు పొందాలనుకునే వారికి బ్యాంకుల్లో గత రుణాల బకాయిలు ఉండొద్దని.. కనీసం 2 బ్యాంకుల్లో ఖాతాలు ఉండాలని, పాన్‌కార్డు కలిగి ఉండాలన్నారు. సంఘాల ప్రత్యక్ష సమావేశాలు ఆన్లైన్ నమోదు, బ్యాంకు, స్త్రీ నిధి, సామాజిక పెట్టు బడి రుణాలను వ్యవసాయ, వ్యవసాయతర రంగాలలో పెటుబడి పెట్టి ఆదాయాలు పొంది, ఆస్తులు సృష్టించుకొని తిరిగి సకాలం లో చెల్లించుట గూర్చి సమావేశంలో చర్చించారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి స్వప్న, కోశాధికారి. రేవతి ఎపిఎం వెంకటస్వామి, సీసీ లు స్వరూప, లక్ష్మి, అకౌంటెంట్. కమ్ కంప్యూటర్ ఆపరేటర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



మానవ హక్కుల క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చిలిపిచేడ్

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో రాష్ట్ర మానవ హక్కుల సంఘం కార్యవర్గ సభ్యులు సాయిరెడ్డిగారి సాయి చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై మహ్మద్ గౌస్ బుధవారం మానవ హక్కుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ.. న్యాయ సలహాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మానవ హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి రవికిరణ్ ,ఏఎస్ఐ మిసుబుద్దీన్, చంద్రశేఖర్ రెడ్డి, కిషన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, జగన్మోహన్ రెడ్డి, రామ్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తూప్రాన్‌రూరల్,మనోహరాబాద్

సీఎం కేసీఆర్ చొరవతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోనాయిపల్లి పిబి సర్పంచ్ కంకణాల పాండు గ్రామస్తులకు సూచించారు. బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు గౌడ్‌తో కలిసి గ్రామంలో బుధవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి కంటి అద్దాలను, మందులను వైద్యులు పంపిణీ చేశారు. వైద్య అధికారి స్రవంతి, వైద్య సిబ్బంది కళ్యాణి, సంధ్య, దుర్గా రెడ్డి, సురేష్, పంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ, ఏఎన్ఎం వెంకటలక్ష్మి, శ్యామల, ఉప సర్పంచ్ రమ్య శంకర్, వార్డు సభ్యులు, వీవోఏ స్వరూప, అంగన్వాడి టీచర్ జ్యోతి పాల్గొన్నారు.



రాచన స్వామి జాతర మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-కోహిర్

మండల పరిధిలోని బడంపేట్ గ్రామంలో గల రాచన స్వామి జాతర మహోత్సవాలకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. రేపు(శుక్రవారం)నుంచి మూడ్రోజుల పాటు(ఆదివారం వరకు) ఈ ఉత్సవాలు ఘనంగా సాగనున్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్య కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని.. భక్తులు భారీగా తరలిరావాలని ఆలయ కమిటీ కార్యనిర్వాహణాధికారి శివ రుద్రప్ప, ఆలయ సిబ్బంది విజ్ఞప్తి చేశారు.

గ్రామాలభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

- రూ.92 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డి



నవతెలంగాణ-కౌడిపల్లి

మరుమూల గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డిలు అన్నారు. నియోజక వర్గంలో గిరిజన తాండాలు, మారుమూల గ్రామాల్లో సిసి రోడ్లు, గ్రామ పంచాయతీ భవనాల నిర్మించడం అభివృద్ధికి శ్రీకారం అన్నారు. బుధవారం కౌడిపల్లి మండలం రాయలపూర్ గ్రామంలో రూ.70 లక్షలతో సీసీరోడ్లు, 21 లక్షలతో గ్రామపంచాయతీ నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాలభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నారన్నారు. ప్రభుత్వ పథకాలు అన్ని వర్గాలకు చేరడం, పింఛన్, 24 గంటల కరెంట్, ఆరోగ్యలక్ష్మీతోపాటు పలు ప్రభుత్వ పథకాలు గ్రామీణ ప్రజలకు చేరుతున్నాయన్నారు. త్వరలోనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందిస్తామని తెలిపారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం చేపడతామన్నారు. పేద ప్రజలను ఆదుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజలు అండగా ఉండి నడిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం వెంకట్రావుపేటలో కంటి వెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే మదన్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ పేద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లలేక కంటిచూపుకు దూరమవుతున్నారన్న ఉద్దేశంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారన్నారు. పేదలకు ఉచితంగా కంటి పరీక్షలు చేయడమే కాకుండా.. కళ్లద్దాలను కూడా ఉచితంగా అందజేస్తున్నారన్నారు. అనంతరం రైలాపూర్ లోని పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్, ఎంపీపీ రాజు, జెడ్పీటీసీ కవిత అమర్ సింగ్, సర్పంచ్ కుర్మా షేకులు, నాజియా బేగం, ఎంపీడీవో శ్రీనివాస్, సర్పంచ్ ఎల్లం ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గుంజరి ప్రవీణ్, డీఈ అమరేశ్వర్, ఏఈ ప్రభాకర్, దొంతుల దుర్గయ్య, ఎల్లం, రామాంజనేయులు తదితరులున్నారు.

మహిళా రైతులకు కూరగాయ విత్తనాలు పంపిణీ



నవతెలంగాణ-చేగుంట

మహిళలు వ్యవసాయ రంగంలో అధునాతన పద్ధతుల పై అవగాహన పెంచుకొని తద్వారా ఖర్చులు తగ్గించుకొని అధిక లాభాలు పొందాలని సెహగల్ ఫౌండేషన్ ప్రోగ్రాం లీడర్ శ్రీ వి.సంతోష్ కుమార్ అన్నారు. చేగుంట మండలంలోని పోలంపల్లి గ్రామంలో సేహగల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 15 మంది మహిళా రైతులకు కూరగాయ పంటలపై అవగాహన కల్పించారు. అలాగే మహిళా రైతులకు టమాటో, మిరప, వంకాయ, కొత్తిమీర, సొర, బీర, బెండ, మెంతి కూర, పాల కూర, కాకర మరియు బంతి విత్తనాలను వ్యవసాయానికి ఉపయోగపడే పనిముట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేహగల్ ఫౌండేషన్ అగ్రికల్చర్ ఫీల్డ్ అసిస్టెంట శ్రీ శరణ్ మాట్లాడుతూ.. సేహగల్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలను మహిళా రైతులు అందిపుచ్చుకొని ఆర్థికం గా లాభం పొందాలని కోరారు. ఇచ్చిన కూరగాయ విత్తనాలను ప్రతీ మహిళా రైతు తమ యొక్క పొలంలో విత్తుకొని, వచ్చిన పంట నుండి మళ్లీ విత్తనం తయారు చేసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా కాలంతో పాటు వ్యవసాయ రంగం లో వస్తున్న మార్పులకు అనుగుణంగా పంటల సాగు విధానం లో మార్పు చేసుకోవాలని సూచించారు. దీర్ఘకాలిక పంటల కంటే స్వల్ప కాలిక పంటలు సాగు చేయటం వలన ఎక్కువ లాభాలు పొందవచ్చునని అన్నారు. ఈ కార్య కార్యక్రమములో గ్రామ ప్రజలు, సేహగల్ ఫౌండేషన్ ప్రతినిధులుశరణ్, లారెన్స్ అబ్రహం, కాసిం వలీ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆక్రమణల పైనే మా పోరాటం

- ఎమ్మెల్యే ఆరోపణలన్నీ అవాస్తవం
- బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.ఆశిష్ గౌడ్



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి చేస్తున్న ఆక్రమణల పైనే తమ పోరాటం ఉంటుందని.. ఎమ్మెల్యే తమపై చేసిన ఆరోపణలు సత్య దూరమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.ఆశిష్ గౌడ్ అన్నారు. బుధవారం పటాన్‌చెరు పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తన గొయ్యి తానే తవ్వుకుంటూ విమర్శల పాలవుతున్నారన్నారు. గతంలో ఐలా చైర్మెన్‌ను ఎమ్మెల్యే బెదిరించిన కేసులో రెండున్నర ఏండ్లు శిక్ష పడ్డ విషయం అందరికీ తెలిసిందేనన్నారు. తాను కార్పొరేటర్‌గా పోటీ చేసినప్పుడు తనను ఓడించడానికి బీఆర్ఎస్ అభ్యర్థిని నిలబెట్టి, 13 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. కానీ తాను మాత్రం డబ్బులు ఖర్చు పెట్టకుండా పదివేల ఓట్లు సంపాదించడం జరిగిందని గుర్తు చేశారు. తన పైన ఎన్నో తప్పుడు కేసులు బనాయించారని, ఇప్పటికి కూడా ఎమ్మెల్యే, ఎమ్మెల్యే సోదరుడు, ఒక పోలీస్ ఆఫీసర్ కలిసి నాపైన అక్రమ కేసులు పెట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం ఉందన్నారు. వారు చేసే ఆగడాలను డిజిపిని కలిసి త్వరలోనే ఫిర్యాదు చేస్తామన్నారు. బీజేపీరాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కాలు పట్టుకొని తనకు టికెట్ ఇప్పించడం తర్వాత, ముందు మోసపోయిన బాధితులకు న్యాయం చేయాలని హితవు పలికారు. ఎల్లమ్మ గుడి, సాయిబాబా గుడి లను గతంలో ఎండోమెంట్ లో కలపడానికి ప్రయత్నం చేశామని, కానీ ప్రభుత్వం ఆదాయం తక్కువగా ఉందని తీసుకోలేదన్నారు. తన పైన తన కుటుంబ సభ్యుల పైన, కార్యకర్తల పైన ఎలాంటి హాని జరిగినా పూర్తి బాధ్యత ఎమ్మెల్యేదేనన్నారు. మీరు ఎవరికి ఇబ్బందులు పెట్టకుండా ప్రజలకు న్యాయం ఇప్పటికైనా ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలని హితవు పలికారు. బీజేపీ నాయకులు రాజశేఖర్ రెడ్డి, నరేష్ ముదిరాజ్, నడిమిటి కృష్ణ, సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కెనాల్ పనుల్లో నాణ్యతా లోపం



నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్

ఎంఎం కెనాల్ పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించట్లేదని.. ఇరిగేషన్ శాఖ అధికారులు పనులను పర్యవేక్షించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బీజేపీ రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి రాజశేఖర్ అన్నారు. మండల పరిధిలోని ముత్తయిపల్లి నుంచి పోచమ్మరాల్ వరకు నిర్మిస్తున్న పనులను బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోచమ్మ రాళ్ల వరకు నిర్మిస్తున్న కెనాల్ పనులను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించి నాణ్యతగా చేయించాలని కోరారు. రూ.50 కోట్ల నిధులు వెచ్చించి చేస్తున్న పనులను అధికారులు నాణ్యతతో నిర్మించాలన్నారు. పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బీజేపీ మండల అధ్యక్షులు రంజిత్ రెడ్డి, నాయకులు అనిల్ కుమార్, రాజు, బాబు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థించే పెదవుల కన్నా.. సాయం చేసే చేతులు మిన్న



నవతెలంగాణ-టేక్మాల్

'ప్రార్థించే పెదవుల కన్నా.. సాయం చేసే చేసే చేతులే మిన్న' అని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చంద్రుతాండాలో నర్సింగ్ రావు దేశ్ పాండే ఆధ్వర్యంలో చేపట్టిన సైకిళ్ల పంపిణీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ధనం అందరి దగ్గర ఉన్నప్పటికీ.. తోటి వారిక సాయం చేసే వారు కొందరే ఉంటారన్నారు. ఆ కొందరిలో ఈ ప్రాంతానికి చెందిన నర్సింగ్‌రావు దేశ్ పాండే ఉండడం అభినందనీయమన్నారు. విద్యార్థులను అవస్థలను చూడలేక 20 మందికి సైకిళ్లను పంపిణీ చేయడం నిజంగా గొప్పవిషయమన్నారు. అనంతరం నర్సింగ్ రావు దేశ్ పాండే మాట్లాడుతూ.. తాను ఒకరోజు కారులో ఏడుపాయలకు వెళ్తుండగా విద్యార్థులు నడుచుకుంటూ వెళ్లడం గమనించానన్నారు. దీంతో వెంటనే ఆ తాండా సర్పంచ్ స్రవంతి సర్దార్‌కు ఫోన్ చేసి.. విషయం తెల్సుకోగా, వారంతా చదువుకోవడానికి నడుచుకుంటూ పాఠశాలకు వెళ్తున్నట్టు తెల్సిందన్నారు. ఆ విషయం తెల్సి చాలా బాధ అనిపించిందని.. అందుకే వెంటనే 20 మంది విద్యార్థులకు తనవంతుగా సైకిళ్లను అందజేశానన్నారు. మనం చేసిన దానాలే మన వెంట వస్తాయని.. ఏది రాదు అని తన తల్లి చెప్పిన మాటలు గుర్తుకొచ్చి.. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. అంతేకాకుండా మండలంలో ఇంకెవరైనా విద్యార్థులు నడుచుకుంటూ పాఠశాలలకు వెళ్తుంటే.. ఆ ప్రాంతానికి వెళ్లి వారికి కూడా సైకిళ్లు పంపిణీ చేస్తానన్నారు. సర్పంచ్ స్రవంతి సర్దార్, ఎంపీపీ చింత రవి సప్న, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్, సర్పంచ్ కవిత అశోక్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షురాలు శ్వేతా శేఖర్ రెడ్డి. నాయకులు కమ్మరి సిద్దయ్య వడ్ల గోవింద చారి రమేష్ నాయక్, కిషన్ నాయక్, ఎంపీటీసీ అచ్చన్నపల్లి రాజా గౌడ్ మోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మల్లేశం ఉపాధ్యాయులు రమేష్ విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు





నవతెలంగాణ-కొల్చారం

గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు వేయించాలని జడ్పీటీసీ మేఘాల సంతోష్, అసిస్టెంట్ వెటర్నరీ అధికారి గట్టయ్య అన్నారు. బుధవారం మండలంలోని వరిగుంతం గ్రామంలో 30 గొర్రెలు, 40 మేకలకు స్థానిక సర్పంచ్ ఉమారాణి ఆధ్వర్యంలో మందులు వేశారు. ఈ సందర్భంగా వెటర్నరీ గట్టయ్య మాట్లాడుతూ గొర్రెలు, మేకలలో ఏలికపాములు, బద్దెపురుగులు, లివర్‌ఫ్లూక్ మొదలగు జీవుల వల్ల అనేక అనర్థాలు సంభవించి, గొర్రెలు, మేకల పెంపకం దార్లు సుమారు 30 శాతం ఆదాయం కోల్పోతున్నారన్నారన్నారు. అందుకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న నట్టల నివారణ మందులను గొర్రెలు, మేకలకు తాగించి రైతులు ఆర్థికంగా లబ్ధి పొందాలని కోరారు. సిబ్బంది మహిపాల్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేట : మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో గొర్రెలకు, మేకలకు బుధవారం నట్టల నివారణ మందులను వేయించారు. ఈ కార్యక్రమాన్ని రామాయంపేట మండల ఎంపీపీ బిక్షపతి, గ్రామ సర్పంచ్ దోమ చంద్రకళ, ఇమ్మానియేల్ మండల పశువైద్యాధికారి పి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ.. జీవాలకు నట్టల నివారణ మందులు తాగించడం వలన రోగనిరోధక శక్తి పెరిగి జీవాలు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. మంద అభివృద్ధికి కూడా తోడ్పడతాయని రైతులకు సూచించారు. గొర్రెల మేకల పెంపకదాల అధ్యక్ష కార్యదర్శులు నవీన్, బీరయ్య వెటర్నరీ అసిస్టెంట్ రాజు, గొర్రెల మేకల పెంపకదారులు పాల్గొన్నారు.



వెల్దుర్తి : మండలంలోని చేరిల గ్రామంలో గొర్రెలు, మేకలకు బుధవారం వెటర్నరీ అధికారిణి రేఖ రసజ్ఞ ఆధ్వర్యంలో నట్టల నివారణ మందులను వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 28వ మండల వ్యాప్తంగా ఈ మందులను ఉచితంగా పంపిణీ చేస్తామ న్నారు. పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవా లన్నారు. లైవ్‌స్టాక్ అధికారి ఫజల్, ఎల్ఎస్ఏ వేణుగోపాల్, సిబ్బంది వెంకట్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటరెడ్డిని అరెస్ట్ చేయకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తాం

- సుల్తాన్పూర్ దళితులకు న్యాయం జరిగే వరకు పోరాటం
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మానిక్
- కేవీపీఎస్, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసీల్ ఎదుట దళితుల ధర్నా



నవతెలంగాణ-సంగారెడ్డి

దళితుల సమాధులను ధ్వంసం చేసిన నల్లగండ్ల వెంకటరెడ్డిని అరెస్టు చేయకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తామని.. సుల్తాన్పూర్ దళితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మానిక్ డిమాండ్ చేశారు. సుల్తాన్పూర్ దళితులకు న్యాయం చేయాలని కేవీపీఎస్, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బుధవారం చౌటకూర్ మండల తాహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహం నుంచి తాహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అతిమేల మానిక్ మాట్లాడుతూ సుల్తాన్పూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 105/1గల ప్రభుత్వ భూమిలో అనేక ఏండ్లుగా దళితులు స్మశానవాటిక ఏర్పాటు చేసుకుని అందులో సమాధులు నిర్మించుకున్నారన్నారు. కాగా ఆ ప్రభుత్వ భూమి తనదంటూ గ్రామానికి చెందిన అగ్రకుల పెత్తందారీ నల్లగండ్ల వెంకటరెడ్డి.. దౌర్జన్యంగా దళితుల సమాధులను ధ్వంసం చేశాడని.. ఇది దారుణమన్నారు. వెంటనే ఆయన్ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దళితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు. న్యాయం జరగని పక్షంలో కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. 1953లో కొంతమంది దళితులకు లావానీ పట్టాలు ఇచ్చారనీ అన్నారు. కానీ వారికి రెవెన్యూ అధికారులు పొజిషన్ చూపలేదన్నారు. నేషనల్ హైవే విస్తరణలో సమాధులు పోయినవారికి ప్రభుత్వ నష్టపరిహారం చెల్లించిందని అన్నారు. సర్వే నంబర్ 105/1లో గల భూమి సర్వే చేసి ప్రభుత్వ భూమి కాపాడాలని, పట్టాలున్న దళితులకు పొజిషన్ చూపెట్టాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం తాహసిల్దార్ కిష్టయ్యకి వినతిపత్రం సమర్పించారు. తహసిల్దార్ మాట్లాడుతూ.. సర్వే చేయించి ప్రభుత్వ భూమిని ఎవరు కబ్జా చేసినా.. వారి నుండి తిరిగి తీసుకుంటామని దళితులకు సమాధుల స్థలం దక్కే రకంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సీపీఐ(ఎం) అందోల్ ఏరియా కమిటీ కార్యదర్శి డి.విద్యాసాగర్, చౌటకూర్ మండల నాయకులు నాగభూషణం కెవిపిఎస్ మండల అధ్యక్షులు బి. రాజు, నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు, బాలికల భద్రతకు భరోసా



నవతెలంగాణ-సంగారెడ్డి

మహిళల, బాలికల భద్రత కోసం భరోసా సెంటర్ ఉన్నదని.. వారు మౌనం వీడి, నిర్భయంగా ముందుకు వచ్చి తమకు జరిగిన వేధింపుల గురించి వివరించి సహాయం పొందాలని జిల్లా ఎస్పీ. యం. రమణ కుమార్ అన్నారు. ఉమెన్ సేఫ్టీవింగ్ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ సంగారెడ్డి వారు ఫోక్సో చట్టం అమలు, నేర విచారణపై యస్‌హెచ్‌ఓలకు, స్టేషన్ రైటర్స్‌కు పోలీస్ కళ్యాణ మండపంలో బుధవారం ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భరోసా సెంటర్ అదనపు ఎస్పీ అశోక్ మరియు భరోసా టెక్నికల్ డైరెక్టర్ డా. మమతా రఘువీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. భరోసా సెంటర్ ద్వారా మహిళల పై జరుగుతున్న వివిధ రకాల నేరాలను నియంత్రించడానికి స్కూల్‌లలో, కళాశాలలో అవగాహన (ప్రివెంటేషన్ ఆఫ్ చైల్డ్ సెక్సువల్ అభియుస్) కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఎలాంటి అలవాట్లకు గురి అవుతున్నారు, టి.వి, సెల్ ఫోన్ లలో ఎలాంటి కార్యకలాపాలు చేస్తున్నారు అని కనిపెట్టుకొని వుండాల న్నారు. మహిళలు, పిల్లలు ఎలాంటి మానసిక, శారీరక వేదింపులకు గురైన వెంటనే తమ దృష్టికి తీసుకురావలన్నారు. మహిళలపై లైంగిక దాడులకు పాల్పడిన వారిని చట్టం ముందు దోషులుగా నిలబెట్టాలని ఎస్‌హెచ్‌ఓలకు సూచించారు. పోక్సో కేసులలో నాణ్యమైన నేర విచారణ త్వరితగతిన పూర్తి చేసి, తుదినివేదికను రెండు నెలలో కోర్టుకు సమర్పించాలన్నారు. లైంగిక దాడులకు గురైన బాధితుల వివరాలను గోప్యంగా వుంచి, భరోసా కల్పించడంతో పాటు వారికి పూర్తి సహాయ సహకారాలను అందిస్తూ, పోక్సో కేసు నమోదు అయినప్పటి నుండి చివరి వరకు బాధితులకు అండగా వుంటూ, నెరస్తులకు శిక్ష పడేలా చేయడమే భరోసా ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ సందర్భంగా భరోసా సెంటర్ అదనపు ఎస్పీ అశోక్ (ఉమెన్ సేఫ్టీవింగ్) మాట్లాడుతూ.. పోక్సో కేసుల్లో నేర విచారణ ఏవిధంగా చేయాలి, బాధిత మహిళలతో మాట్లాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి క్షుణ్ణంగా వివరించారు. పోక్సో కేస్ నమోదు అయిన వెంటనే భరోసా సెంటర్‌కు సమాచారం అందించాలని భరోసా సెంటర్లో మహిళా ఎస్సై, అనుభవజ్ఞులైన భరోసా సిబ్బంది మరియు లీగల్ అడ్వైజర్స్ ఉంటారని, వారి విలువైన సలహాలు సూచనలు బాధిత మహిళలకు కొండంత ధైర్యాన్ని ఇస్తాయన్నారు. బాధిత మహిళ యొక్క స్టేట్మెంట్ రికార్డ్ చేయడం, అదేవిధంగా అవసరాన్ని బట్టి మెడికల్ పరీక్షలు నిర్వహిం చడం వంటివి మహిళా సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంధర్భంగా భరోసా టెక్నికల్ డైరెక్టర్ డా. మమతా రఘువీర్ (ఉమెన్ సేఫ్టీవింగ్) మాట్లాడుతూ.. పోక్సో కేసుల నివారణకు పోలీసులు మరిన్ని అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ప్రజలలో పోలీసులపై ఉన్న నమ్మకంతో పోలీసు వారు చేసిన అవగాహన కార్యక్రమాలు ప్రజలలోనికి వెళ్తాయని అవగాహన వలన పోక్సో కేసులను కొంతవరకు అరికట్టగలమన్నారు. జిల్లాలో భరోసా సిబ్బంది యొక్క సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఉషావిశ్వనాథ్, పటాన్చెరు డీఎస్పీ భీమ్ రెడ్డి, జహీరాబాద్ డీఎస్పీ రఘు, నారాయణఖేడ్ డీఎస్పీ కె. వెంకట్ రెడ్డి, బాలాజీ డీఎస్పీ డీసీఆర్‌బి జిల్లా సిఐలు మరియు ఎస్ఐలు, స్టేషన్ రైటర్స్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

నవతెలంగాణ-పుల్కల్

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఓ వరం లాంటిదని.. ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ సింగూరు గ్రామాధ్యక్షులు చట్టపు వీరారెడ్డి అన్నారు. సింగూర్ గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం ఆయన అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. అనారోగ్యాలకు గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న ఎంతోమంది పేదలకు.. ఈ సీఎం సహాయ నిధి ఓ పెద్ద భరోసాను ఇస్తున్నదన్నారు. కాగా ఈ చెక్కులు విడుదల కావడానికి ప్రత్యేక శ్రద్ధ వహించిన ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ప్రత్యేక ప్రత్యేక అభినందనలు తెలిపారు. సింగూర్ ఎంపీటీసీ మలుపు మంజుల వీరారెడ్డి, నాయకులు మన్నే మధుసూదన్, మహమ్మద్ జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.



వీధి కుక్కలను అరికట్టాలి



నవతెలంగాణ-తొగుట

చిన్నారులపై కుక్కల దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. బుధవారం మండలంలోని గణపూర్ గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామాలలో వీధి కుక్కలను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. రోజు రోజుకు ఎక్కడో ఒక దగ్గర కుక్కల బారిన పడి చిన్నారులు మృతి చెందడం బాధాకరమన్నారు. హైదరాబాద్ లోని అంబర్ పేటలో 4 సంవత్సరాలు బాబును కుక్కలు పీక్కు తినడం ఆవేదనకు గురి చేసిందన్నారు. ఇలాంటి సంఘటనలపై ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. కుక్కలను చంపడం నేరమని చెప్పిన వ్యక్తులు ఇది గమనించాలన్నారు. కార్య క్రమంలో పుల్లగుర్ల ఎల్లారెడ్డి, గుర్రం తిరుపతి రెడ్డి, జి.లింగం, వై.రాజు, నితీష్, కొమురయ్య, ఎల్లయ్య, చంద్రం తదితరులు ఉన్నారు.

అభివృద్ధితో ముందుకు వెళ్దాం



నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో రూ.23 కోట్లతో సిమెంటు రోడ్లు ప్రారంభమైనట్లు మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 10,20 వార్డులలో సీసీరోడ్ల నిర్మాణం పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10, 20 వార్డులు అన్ని రంగాల అభివృద్ధి పరుస్తున్నామని చెప్పారు. పదో వార్డుకు 48 లక్షలు, 20 వార్డుకు కోటి 10 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. వార్డు సభ్యులు రహీం, గోపాల్ రెడ్డిలు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జకీర్, కమిషనర్ బాలకృష్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, కౌన్సిల్ సభ్యులు ఉప్పల మెట్టయ్య, భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, బొగ్గుల చందు, మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులు రాజు, షరీఫా ఉమర్, మార్కెట్ డైరెక్టర్ ప్రవీణ్, కొండపోచమ్మ డైరెక్టర్ నిమ్మరమేష్, పార్టీ నాయకులు నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో అక్షరాభ్యాసం



నవతెలంగాణ-మర్కుక్

పౌష్టికాహారంతో ఆరోగ్యంగా ఉంటామని, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ సూచించారు. బుధవారం మండల కేంద్రమైన మర్కుక్ అంగన్‌వాడీ-3 కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలను ఎప్పటికప్పుడు అంగన్‌వాడీ టీచర్లు, ఎఎన్ఎమ్ లు చేయాలని సూచించారు. అంగన్‌వాడీ టీచర్ శ్రీలత,ఏఎన్ఎం స్వప్న,ఆశ వర్కర్ లక్ష్మీ, రంగ బాలమ్మ ఉన్నారు.

భార్య హత్య కేసులో భర్త అరెస్టు



నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

తాగుడుకు బానిసై భార్యతో వ్యభిచారం చేయించి... అలా వచ్చిన డబ్బులను తనకు ఇవ్వలేదనే కోపంతో ఆమెను కొట్టాడు. ఆమె గొంతు పిసికి చంపిన భర్తను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిద్దిపేట ఏసీపీ దేవారెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో నిందుతులను ఆయన మీడియా ముందు ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ మిరుదొడ్డి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన బోదాసు లింగం తాగుడుకు భానిసయ్యాడని, తాగడానికి డబ్బులు లేక తన భార్య సుజాత అలియాస్ పద్మను ఈనెల 18వ తేదీన రాత్రి పట్టణంలోని బాలాజీ గార్డెన్స్ దగ్గరలో చంద్రశేకర్‌తో వ్యభిచారం చేయించాడన్నారు. ఆ వచ్చిన డబ్బుల విషయంలో చంద్రశేకర్ ముందే తన భార్యతో గొడవ పెట్టుకున్నాడని తెలిపారు. ఆ డబ్బుల కోసం తన భార్య జుట్టు పట్టుకొని నెలకేసి కొట్టి గొంతు పిసికి చంపినట్లు తెలిపారు. నిందితులు లింగం, చంద్రశేఖర్‌లను సీఐ బి.బిక్షపతి, ఎస్సై నరసింహారావు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారన్నారు. కేసు ఛేదనలో సహాయపడ్డ క్రైమ్ పార్టీ సిబ్బంది కనకరాజు, రాజు, భూమలింగంలను ఆయన అభినందిచారు.

మృతురాలు కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని చేబర్తి గ్రామానికి చెందిన కమ్మరి పుష్పమ్మ(80) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. బుధవారం మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. సర్పంచ్ ఎర్రబాగు ఆశోక్,గణేష్ పల్లి సర్పంచ్ మెతుకు మంజుల శ్రీరాములు, ఉపసర్పంచ్ స్వామిరైతు బంధు సమితి గ్రామాధ్యక్షులు జాలని బాలనర్సయ్య, ఆత్మ కమిటి డైరెక్టర్ బబ్బురు రాములు గౌడ్, తదితరులున్నారు.


పుస్తె మట్టెల పంపిణీ



నవ తెలంగాణ - సిద్దిపేట

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చెందిన లాస్య వివాహ సందర్భంగా కుంచం రాం చంద్రం స్రవంతిల సహకారంతో పుస్తె మెట్టెలు, చీర అందించినట్లు క్లబ్స్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రతినిధులు తొడుపునూరి కృష్ణవేణి, ఆరవపల్లి హరి కిరణ్, కార్యదర్శులు చకిలం రవి, కొమరవెల్లి కల్పన, ట్రెజరర్ విజయలక్ష్మి, పీఆర్వో అయిత శంకర్, గ్రీటింగ్ చైర్మన్ మర్యాల వీరేశం పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి



నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న పిలుపునిచ్చారు. బుధవారం హుస్నాబాద్ పట్టణానికి చెందిన ఫిజికల్ డైరెక్టర్ బుట్ల రాజమల్లయ్య తన 53వ జన్మదిన సందర్భంగా 21 కిలోమీటర్ల పరుగు పూర్తి చేయడం పట్ల చైర్మన్ ఆకుల రజిత వెంకన్న హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ నడక లేదా పరుగుతో ప్రతిరోజు వ్యాయామం తప్పనిసరిగా చేయాలని సూచించారు. అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం రూపుదిద్దుకుంటుందని అన్నారు. అనంతరం రాజ మల్లయ్య ఆయన సతీమణి లలితాదేవిని శాలువాతో ఘనంగా సత్కరించారు. వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి , కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ ,మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేడం లింగమూర్తి , వెన్న రాజు, కానుగుల మోహన్, పెరుమాండ్ల శ్రీనివాస్ గౌడ్, చిత్తారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కలిసొచ్చేనా?

- దుబ్బాక నియోజకవర్గ ప్రజలను ఆలోచింపజేస్తున్న కోర్టు కేసు

నవ తెలంగాణ-సిద్దిపేట

తాను గెలిచినప్పటి నుంచి నియోజకవర్గానికి ప్రభుత్వం స్పెషల్ ఫండ్స్ ఇవ్వకపోవడంపై దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు హైకోర్టులో కేసు వేయడంపై ఆలోచింపజేస్తోందని రాజకీయ వేతలు విశ్లేషిస్తున్నారు. తమ నియోజకవర్గానికి స్పెషల్ ఫండ్స్ ఇవ్వకపోవడం వల్ల తన నియోజకవర్గం నిర్లక్ష్యానికి, అభివృద్ధికి దూరమవుతోందని వివరించారు. ఈ కేసుతో ఎమ్మెల్యేకు కలిసి వచ్చేనా... కనుమరుగు చేసేనా అనే చర్చ నియోజకవర్గంలో మొదలైంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే రఘునందన్‌రావు తన నియోజకవర్గానికి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ ఇవ్వడం లేదని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. సిద్దిపేట జిల్లాలో గజ్వేల్, సిద్దిపేట నియోజకవర్గాలకు స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్స్ వస్తున్నాయని, తాను గెలిచినప్పటి నుంచి రెండు సంవత్సరాలుగా తన నియోజకవర్గానికి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ రాలేదని అసెంబ్లీలో వెల్లడించారు. కోర్టులో కూడా తన నియోజకవర్గానికి అన్యాయం జరుగుతుందని స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ ఇవ్వాలని కేసు వేయడంతో ఆర్థిక శాఖ కార్యదర్శి, జి ఏ డి ముఖ్య కార్యదర్శి, సిద్దిపేట, మెదక్ జిల్లాల కలెక్టర్లకు కోర్టు వివరాలు తెలపాలని నోటీసులను పంపించిన విషయం తెలిసిందే.

ఎమ్మెల్యే రఘునందన్‌రావు హైకోర్టులో కేసు వేయడంతో ఆయనకు కలిసోచ్చేనా..? అని చర్చించుకుంటున్నారు. ప్రతిపక్ష పార్టీకి చెందిన వ్యక్తిని ఎన్నుకోవడంతోనే తమ నియోజకవర్గానికి అభివృద్ధి కోసం ప్రభుత్వం డబ్బులు ఇవ్వడం లేదని భావన ఏర్పడితే ప్రస్తుత ఎమ్మెల్యేకు ఓటు వేయకుండా ఉండే అవకాశం ఉందని రాజకీయవేత్తలు అంటున్నారు. మరో విధంగా ఆలోచిస్తే తన నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోర్టు వరకైనా పోయిన ఎమ్మెల్యే, నిధులు వస్తే తమ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తాడనే నమ్మకం ప్రజలలో కలిగితే, ఎన్నిసార్లు అయినా సరే అతన్ని ఎన్నుకునే అవకాశం ఉందని కొంతమంది రాజకీయవేత్తలు చెబుతున్నారు. ఏది ఏమైనా ఎమ్మెల్యే కోర్టు కేసు ప్రజలను ఆలోచింపజేస్తోంది.

పాఠశాల విద్యార్థులకు గ్లాసుల అందజేత

నవతెలంగాణ-మర్కుక్

పాఠశాల మౌలిక సదుపాయాల కల్పనకు గ్రామస్తుల సహకారం అభినందనీయమని మర్కుక్ ఎంఈవో ఉదయ భాస్కర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల చదువుతున్న విద్యార్థులకు రాగి జావ తాగేందుకు దాత బీఆర్ఎస్ అంగడికిష్టాపూర్ గ్రామాధ్యక్షులు ముద్రాతి బాల్ రెడ్డి స్టీల్ గ్లాసులు ఎంఈవో ఉదయ భాస్కర్ రెడ్డి, సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్, ఎంపిటీసీ గోలి నరేందర్ తో కలసి అందజేశారు. అనంతరం మాజీ సర్పంచ్ బిల్లా శ్యాంసుందర్ సరస్వతి విగ్రహం, ఎంపిటీసీ గోలి నరేందర్ స్వామి వివేకానంద విగ్రహం పాఠశాల అవరణలో ఏర్పాటు చేస్తామని హామి నిచ్చారు. పాఠశాల అభివృద్ధి కోసం కాసుల గోవర్ధన్ రెడ్డి, రూ.15 వేలు,కాసుల శ్రీదర్ రెడ్డి రూ.15 వేల నగదు అందజేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి, పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఓంకార్ రాధాకృష్ణ, ఉపాధ్యాయులు రామకృష్ణ రెడ్డి, హారిక,ఎస్ఎంసీ చైర్మన్ బాల్ రెడ్డి, వార్డు సభ్యులు కుమ్మరి కనకయ్య,గడీల రాంచంద్రం, వీవీలు కృష్ణ, నవీన, కృష్ణ వేణి, హామౌసిన, మౌనిక, సరిత, విద్యార్థులు, తదితరులున్నారు.



మూడు నెల జీతాలు చెల్లించాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



నవ తెలంగాణ -గజ్వేల్

పెండింగ్లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు ఇవ్వాలని, ప్రభుత్వం ప్రకటించిన విధంగా పీఆర్సీ అమలు జరపాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో పాల కేంద్రం నుంచి ఐఓసీ వరకు ర్యాలీ నిర్వహించారు. పెంచిన వేతనాలు అమలు చేయాలంటూ గేటు ముందు బైఠాయించారు. విషయం తెలుసుకున్న గజ్వేల్ స్పెషల్ అధికారి ముత్యంరెడ్డి ధర్నా వద్దకు చేరుకొని మాట్లాడుతూ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్డీవో కార్యాలయంలో ఏవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు గత నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని విమర్శించారు. గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులందరూ దళితులేనని, చదువు రానివారు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను మోసం చేస్తోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చలో హైదరాబాద్ నిర్వహిస్తామని, అవసరమైతే సమ్మెకు వెనకాడమని హెచ్చరించారు. కార్యక్రమంలో సీ ఐ టీ యూ జిల్లా నాయకులు రంగారెడ్డి ,యాదగిరి ,నాగరాజు జహంగీర్, ఎల్లం, చంద్రం ,మహాలక్ష్మి దుర్గవ, నాంపల్లి, అనిల్ ,సత్తయ్య పెంటమ్మా తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నవ తెలంగాణ-సిద్దిపేట

హాత్ సే హాత్ జోడో యాత్ర వరంగల్‌లో రేవంత్ రెడ్డి సభకు పెద్ద ఎత్తున యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి సభను విజయవంతం చేశారని, దానిని జీర్ణించుకోలేక వరంగల్ శాసన సభ్యుడు వినయ్ భాస్కర్ తన అనుచరులతో యూత్ కాంగ్రెస్ నాయకుడు తోట పవన్‌పై దాడి చేయడం సరికాదని ఎన్ఎస్‌యూఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు వహబ్ అన్నారు. దాడికి నిరసనగా ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముస్తక్ మున్నా, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శివ, యూత్ కాంగ్రెస్ నంగునూరు మండల అధ్యక్షుడు శివ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి ప్రతాప్, నాయకులు జవీద్, సాయి, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి సమస్యలు పరిష్కరించేందుకు కంటి వెలుగు





నవతెలంగాణ-తొగుట

కంటి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని సర్పంచ్ సిరినేని గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ వేల్పుల స్వామి తెలిపారు. బుధవారం మండలంలోని ఎల్లారెడ్డి పేట గ్రామంలో రెండో విడత కంటి వెలుగు శిబి రాన్ని ప్రారంభించారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్,వైద్య అధి కారి డాక్టర్ రాధకిషన్,కిరణ్ కుమారి,హెల్త్ సూప ర్వైజర్ శ్యామల,పంచాయతీ కార్యదర్శి రమేష్, ఏఎన్ఎం సంతోష,ఆశా కార్యకర్తలు ప్రవీణ,కన కవ్వ, స్వరూప,నసీమ బేగం,సజీధ బేగం, కవిత తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: ప్రభుత్వం కంటి సమస్యలు పరిష్కరించేందుకు గొప్ప విషయమని సర్పంచ్ పాత్కుల లీలా దేవి అన్నారు. బుధవారం మండలం లోని వెంకట్రావు పేట గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమంలో ఆర్డర్ చేసిన అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నక్క రాములు, ఏఎన్ఎం లక్ష్మి, ఆశా కార్యకర్తలు వినోద, భాగ్యలక్ష్మి,యాదమ్మ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి : తృతీయ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవిత అన్నారు. బుధవారం మండలంలోని గాగీల్లాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ, జెడ్పీటీసీ కలిసి ప్రారంభించారు. ప్రభుత్వం కల్పించిన ఉచిత కంటి వెలుగు శిబిరంలో గ్రామస్తులు పరీక్షలు నిర్వహించుకోవాలని సర్పంచ్ అన్నాడీ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. అనంతరం చీలాపూర్ గ్రామంలోని కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించి పరిశీలించారు.ఎంపీసీ చైర్మన్ రాజయ్య,ఎంపీడీఓ రాము,మండలాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, ఎంపీటీసీ మల్లేశం,ఉప సర్పంచ్ తిరుమల, సర్పంచ్ రాగుల మొండయ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ -గజ్వేల్: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఐదో వార్డ్ కౌన్సిలర్ శ్యామల మల్లేష్ యాదవ్ అన్నారు. బుధవారం కంటి వెలుగు శిబిరాన్ని ముత్రాజ్పల్లిలో పరిశీలించారు. ఐదో వార్డు ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని ఉపయోగించుకొని కంటి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. వైద్యులు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నారని చెప్పారు.

రాజీనామా దిశగా గజ్వేల్ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు?

అవిశ్వాసంపై స్పందించని పార్టీ అధిష్టానం

నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్‌పై తాము పెట్టిన అవిశ్వాసంపై బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం స్పందించకపోవడంతో మున్సిపల్ సభ్యులు పార్టీకి రాజీనామా చేయాలని సమాలోచనలకు వచ్చినట్లు తెలుస్తుంది. బుధవారం అందిన సమాచారం ప్రకారం తాము కలెక్టర్కు అవిశ్వాసపత్రం ఇచ్చి పక్షం రోజులు గడిచిన పార్టీ అధిష్టానం మాత్రం పట్టించుకోలేదని సభ్యులు చర్చించినట్లు తెలిసింది. అవిశ్వాసం పెట్టిన 14 మందిలో సభ్యులు ఎలాంటి నిర్ణయం తీసుకుందాం, పార్టీకి రాజీనామా చేయాలా? లేదా మున్సిపల్ కార్యక్రమాలకు దూరంగా ఉందామా? అని చర్చ కొనసాగుతున్నట్లు తెలిసింది. గతంలోనే మెదక్ పార్లమెంటు సభ్యులు, సిద్దిపేట జిల్లా బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి కొందరు సభ్యులతో మాట్లాడినట్లు తెలిసింది. సభ్యులతో మాట్లాడిన విషయాన్ని బయట పెట్టలేకపోయారు. అసెంబ్లీ ఎన్నికల వాతావరణం దగ్గర పడుతున్న క్రమంలో మున్సిపల్ సభ్యులను పార్టీ అధిష్టానం దూరం చేసుకుంటుందా అనేది గజ్వేల్ నియోజకవర్గంలో చర్చ అంశంగా మారింది. బుధవారం సోషల్ మీడియాలో రాజీనామా విషయాలు వైరల్ కావడంతో పార్టీ అధిష్టానం రంగంలో దిగినట్లు తెలిసింది. ఇది ఇలా ఉండగా మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళికి కోర్టు స్టే ఇవ్వడం వల్ల అనుకూలమైన వాతావరణం ఏర్పడింది. అంతేకాకుండా మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ వార్డులు చుట్టేస్తూ పనులను పరిశీలిస్తూ ముందుకు వెళ్తున్నారు. బుధవారం రాత్రి కౌన్సిల్ సభ్యులు ఇంటికి చేరే అవకాశం ఉంది.

అడ్వకేట్ సురేందర్‌పై దాడికి వ్యతిరేకంగా నిరసన





నవ తెలంగాణ - సిద్దిపేట

అడ్వకేట్ సురేందర్‌పై దాడికి నిరసనగా సిద్దిపేట జిల్లా కోర్టు ముందు అడ్వకేట్‌లు ఆందోళన చేశారు. బుధవారం కోర్టు విధులను బహిష్కరస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిద్దిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యస్.జనార్దన్ రెడ్డి, కార్యదర్శి యం. సత్యనారాయణ, సీనియర్ న్యాయవాదులు యల్. సాయిబాబా, తబరకలి, యస్.అత్మరములు, సిచ్ హెచ్.కనకయ్య, వెంకట చారి, జి.రాజేష్, యం.పవన్ కుమార్, పర్వతం రాములు, పల్లెటూరు ప్రసాద్, పత్రి ప్రకాష్, ఆర్.శ్రీనివాస్, చిరంజివి, రేష్మ, సరిత, రాజు , న్యాయ వాదులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్: రంగారెడ్డి జిల్లా న్యాయవాది నారపాక సురేందర్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాయిని మల్లేశం ఆధ్వర్యంలో బుధవారం హుస్నాబాద్ కోర్ట్ ఎదుట న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాయిని మల్లేశం, కోశాధికారి జుమ్లాల్ నాయక్, సీనియర్ న్యాయవాదులు మురళీమోహన్, బాకం సంపత్ కుమార్,జెరిపోతుల రవీందర్, కొంకటి శ్రీనివాస్, యల్లా సూర్య ప్రకాష్ రెడ్డి,జెరిపోతుల కిరణ్ , రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల స్థలాలను కాపాడాలి



నవ తెలంగాణ - సిద్దిపేట

నిద్ర మత్తుని వీడి కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ పాఠశాలల స్థలాలను కాపాడాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులు, ఉన్నతాధికారులపై ఉందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట పట్టణంలోని బాలాజీ గార్డెన్ ఆనుకొని ఉన్న ముదిరాజ్ భవన్ పక్కన ఇందిరానగర్ కాలనీలో ఎంపీపీ పాఠశాల గత కొన్ని నెలలుగా పాఠశాలను మూసి వేసి ఉంచారన్నారు. ఆ పాఠశాల భవనానికి ఆనుకొని ముదిరాజ్ సంఘం భవన నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు. ఇదే అదునుగా భావించిన కొందరు స్థానిక రాజకీయ నాయకులు వారి అండతో ప్రభుత్వ పాఠశాలకు చెందిన స్థలం కూడా ముదిరాజ్ సంఘందేనని గోడలపై రాశారన్నారు. ప్రభుత్వ పాఠశాలకు చెందిన ప్రభుత్వ స్థలంలో సంఘం నిర్మాణం ఎలా చేపడుతారని ప్రశ్నించారు. ఈ విషయాన్ని విద్యాశాఖ అధికారు లు మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మన ఊరు మనబడిలో ఈ పాఠశాలను ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు. విద్యాశాఖ అధికారులు ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి పాఠశాల స్థలాన్ని కాపాడి అందులోకి విద్యార్థులు వచ్చేందుకు అందరి సహకారంతో కృషి చేయాలని అన్నారు. లేనిపక్షంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ కబ్జా స్థలాలపై పోరాటం చేస్తామని హెచ్చరించారు.

యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-సదాశివపేట



యువత క్రీడల పైన ఆసక్తి పెంపొందించుకోవాలని.. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదప˘తా యని పురపాలక సంఘం వైస్ చైరెన్ చింత గోపాల్ అన్నారు. సదాశివపేట పట్టణంలోని మూర్షద్ దర్గా మైదానంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆరిపోద్దిన్ తండ్రి బాబుద్దిన్ జ్ఞాపకార్థం రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను ఏర్పాటు చేశారు. కాగా పురపాలక సంఘం వైస్ చైర్మన్ చింత గోపాల్, కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం ముఖ్య అతిథు లుగా హాజరై బుధవారం ఈ పోటీలను ప్రారం భించారు. అనంతరం వారు మా ట్లాడ ుతూ.. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కృషి చేస్తూ అన్ని గ్రామాలలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తున్నదన్నారు. యువత చదువుతో పాటు క్రీడ ల్లోనూ రాణించా లన్నారు.ఇలాంటి రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను ఏ రాౄటు చేసిన ఆరిపోద్ది న్ను అభినందించారు. బీఆర్ఎస్ నాయకులు సాయికుమార్, పీఏసీఎస్ చైర్మెన్‌రత్నాకర్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ - సదాశివపేట


కాంగ్రెస్ పార్టీ సదాశివపేట మండల నూతన అధ్యక్షుడిగా ఏల్లారం గ్రామానికి చెందిన చాట్ల సిద్దన్న నియమకమయ్యారు. ఈ మేరకు బుధవారం నియామక పత్రాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే,పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి బుధవారం అందజేశారు. అదేవిధంగా పూర్తి మండల కమిటీని కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు గడిల రాంరెడ్డి అధ్వర్యంలో ఎన్నుకున్నారు. బిసి సెల్ అధ్యక్షుడిగా దుర్గం బోయిన కృష్ణ(వెంకట పూర్),ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా యాదయ్య(చందాపూర్),ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా శ్రీనివాస్(తంగడ పల్లి), మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలిగా మమత(మద్ది కుంట), కిసాన్ సెల్ అధ్యక్షుడిగా దశరథ్(కోనా పూర్),సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా మోహన్(నాగ్సాన్ పల్లి),యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా చారి (ఆత్మకూర్),మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా శాబొద్దిన్(మెలిగిరి పెట్), టిజేఆర్ యువసేన మండల అధ్యక్షుడిగా చింటు గౌడ్(నంది కంది) నియమకమయ్యారు.

రాష్ట్ర ప్రభుత్వ అరాచక పాలనను తరిమికొట్టాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



రాష్ట్ర ప్రభుత్వ అరాచక పాలనను తరిమి కొట్టాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల హనుమంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి సంగారెడ్డి పట్టణం రాజంపేట భవాని మందిర్ వద్ద.. శక్తి కేంద్ర ఇంచార్జ్ నాగారం సంతోష్ ఆధ్వర్యంలో ప్రజా గోస- బీజేపీ బరోసా కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆరాచక పాలన సాగిస్తున్నదన్నారు. నేడు రాష్ట్రంలో నెలకొన్న సమస్యలకు పరిష్కారాలు కావాలంటే బీజేపీని గెలిపించుకోవాలన్నారు.కార్నర్ మీటింగ్ సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు రవిశంకర్, టౌన్ కో ఆర్డినేటర్ సదానంద చారి, కౌన్సిలర్ నాయికోటి రమేష్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు అశ్వాంత్, పట్టణ నాయకులు విక్రమ్ శంకర్, అంజనేయులు,ఈశ్వరి రెడ్డి, పిడి సందీప్, వినోద్, బూత్ 107,108,121 అధ్యక్షులు గొల్ల సుజాత, శరత్ నాగరం రాహుల్ పాల్గొన్నారు.



దృష్టిలోపాలను దూరం చేసిందికే కంటి వెలుగు

నవతెలంగాణ-ఝరాసంగం

దృష్టి లోపాలను దూరం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని చిల్కేపల్లి సర్పంచ్ ఇందిరా సత్యనారయణ రెడ్డి అన్నారు. మండలంలోని చిల్కేపల్లిలో కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ.. 18 ఏండ్లు పైబడి వయస్సు కలిగిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు నిర్వహించుకునేలా చూడాలన్నారు.. కంటి వెలుగు శిబిరంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి తిరుపతి, మెడికల్ ఆఫీసర్ హర్షవర్ధన్, వార్డు సభ్యులు నర్సింలు,బాగిర్తమ్మ, శంకర్, బక్కయ్యా, యాదమ్మ,దిలీప్ కుమార్, పద్మమ్మ, మాణిక్ రెడ్డి, అంగన్ వాడి టీచర్ సత్యమ్మ, ఆశ వర్కర్, శమలమ్మ గ్రామస్తులు, నర్సింలు, వెంకటేశం, రాములు, మహేందర్, సురేష్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి వేలంపై అవగాహన

నవతెలంగాణ-రామచంద్రాపురం



రామచంద్ర పురం పట్టణంలోని లక్ష్మీ గార్డెన్స్ లో బుధవారం ప్రభుత్వ భూమి వేలం విధివిధానాలపై హెచ్ఎండిఏ అధికారుల ఆధ్వర్యంలో వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా నిర్వహించిన కార్యక్రమంలో హెచ్ఎండిఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగాధర్ గంగాధర్ మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో 23 ప్రభుత్వ ప్లాట్ స్థానాలను వేలంలో ఉంచడం జరిగిందని అన్నారు. వీటికి సంబంధించిన పూర్తి వివరాలను వెబ్సైట్ మరియు వినియోగదారులకు సులభంగా ఉండేందుకు గాను నేడు అవగాహన సదస్సు నిర్వహించి ఇందులో చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన రియాల్టర్స్, బిల్డర్స్, బిజినెస్ పర్సన్ లకు ప్రభుత్వం వేలంలో ఉంచిన భూమి వాటికి సంబంధించిన వేలం ధర ఎలా నమోదు చేసుకోవాలి వంటివి పూర్తి వివరాలు తెలియజేశామన్నారు. వివిధ రకాల ప్లాట్లు కమర్షియల్, హాస్పిటల్, జనరల్ కేటగిరి వంటివి ఈ వేలంలో ఉంచడం జరిగిందని తెలి పారు. అంచలంచలుగా ప్రభుత్వ స్థలాలను గుర్తించి వేలం రూపంలో వీటిని విక్రయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ గంగాధర్, డిఏఓ శోభారాణి, ఏఈఓ క్రాంతికుమార్, డీఈ సత్య ప్రసాద్, రామచంద్రపురం, అమీన్పూర్, పటాన్చెరు తాసిల్దార్లు జయరాం, దశరథ్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులకు వెంటనే పీఆర్సీ అమలు చేయాలని విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల జిల్లా అధ్యక్షులు దుర్గా నాయక్ అన్నారు. పీఆర్సీతో పాటు తమ న్యాయమైన 29 డిమాండ్లను పరిష్కరించాలని విద్యుత్ ఆర్టిజన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్82 ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన సమయంలో బుధవారం నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్బంగా కార్యదర్శి సాయిలుతో కలిసి దుర్గా నాయక్ మాట్లాడుతూ.. విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులకు నాలుగేండ్లకొకసారి పిఆర్సి ఇవ్వాల్సి ఉండగా.. ఐదేండ్లు గడిచినా ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. యజమాన్యం ఆర్టిజన్ కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణి విడనాడాలన్నారు. విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగుల 29 ప్రధానమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారరు. లేనియెడల ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. సంగారెడ్డి డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ రాజ్, వైస్ ప్రెసి డెంట్ మహమ్మద్ ఫిరోజ్, జోగిపేట్ డివిజన్ అధ్యక్షులు వినయ్ సాగర్, కార్యదర్శి నరసింహులు పటాన్చెరువు డివిజన్ అధ్యక్షులు రఘు, కార్యదర్శి మౌలానా, జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు జైపాల్, ట్రాన్కో అధ్యక్షులు భాను ప్రకాష్, దశరథ్ పాల్గున్న, కార్మికులు పాల్గొన్నారు.

గొర్రెలు, మేకలకు నట్టల నివారణ టీకాలు



నవతెలంగాణ-గుమ్మడిదల

గొర్రెలు, మేకలకు నట్టల నివారణ టీకాలను వేసే కార్యక్రమాన్ని మంలంలోని బొంతపల్లి గ్రామంలో పశు వైద్యాధికారిని డాక్టర్ అరుణతోపాటు జెడ్పీటీసీ కుమార్ గౌడ్, ఎంపీటీసీ సురభి నాగేందర్ గౌడ్ చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా డాక్టర్ అరుణ మాట్లాడుతూ.. పాడి పశు సంపదను రోగాల నుంచి ఆరోగ్యంగా ఉంచడం కోసం నట్టల నివారణ మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. పశువుల కాపరులు స్వచ్ఛందంగా వచ్చి పశువులకు టీకాలు వేయించుకోవాలన్నారు. ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ మెంబర్ సురభి వినోద్ పాల్గొన్నారు.



న్యాల్‌కల్ : పశుపోషకులు, రైతులు పశువులకు తప్పనిసరిగా నట్టల నివారణ మందులు వేయించాలని బీఆర్ఎస్ న్యాల్కల్ మండల అధ్యక్షుడు రవీందర్ అన్నారు. మండలంలోని డప్పూర్ గ్రామంలో నట్టల నివారణ టీకా కార్యక్రమాన్ని బుధవారం గొర్రెలకు మందు వేసి ఆయన ప్రారంభించారు. తప్పనిసరిగా పశువులకు ఈ టీకాలు వేంయించాలని సర్పంచ్ రవికుమార్ సూచించారు. పశు వైద్యులు అజింక్య, రహిం, యూత్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, పశుపోషకులు, గ్రామస్తులు, ఉన్నారు.

సదాశివపేటలో ప్రజాగోస- బీజేపీ భరోసా



నవతెలంగాణ-సదాశివపేట

పట్టణంలోని 179,180,185 పోలింగ్ బూత్‌లలో బుధవారం శక్తి కేంద్ర స్థాయి కార్నర్ మీటింగ్ సమావేశాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీజేపీ జగిత్యాల జిల్లా ఇంచార్జ్ చంద్రశేఖర్, సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ రాజేశ్వర్‌రావు దేశ్ పాండే, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మాటల గారడితో ప్రజలను మోసం చేస్తున్నదన్నారు. ప్రధాని మోడీ ప్రజల కోసం ఉచిత బియ్యం, నివాసాలు లేని పేదలకు ఇల్లు, యువతకు ఉపాధిగా ముద్రలోన్, ఉచిత వంట గ్యాస్ వంటి పథకాలను అందిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు సైనికుల వలే పనిచేయాలన్నారు. నియోజకవర్గ కరీంనగర్ పోచారం రాములు, జిల్లా ఉపాధ్యక్షులు ఓదెలమాణిక్ రావు,పట్టణ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సతీష్, శక్తి కేంద్ర ఇంచార్జ్ హెూసన్న గారి శ్రీశైలం, పోలింగ్ బూత్ అధ్యక్షులు నరేష్, శ్రీకాంత్, ప్రభు లింగం తదితరులు పాల్గొన్నారు.



యువకులకు క్రికెట్ కిట్ అందజేత

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణ పరిధిలోని 12వ వార్డు యువకులకు బుధవారం పీఎంఆర్ డెవలపర్ 12వ వార్డ్ కౌన్సిలర్ పులిమామిడి రాజు క్రికెట్ కిట్టును అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత చదువుల తోపాటు క్రీడల పైన ఆసక్తి కనబర్చాలనారు. క్రీడలు మేధోశక్తి తోపాటు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయన్నారు. వార్డు అభివృద్ధితో పాటు యువతకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి తనవంతు నిస్వార్థ సేవలు అందిస్తానన్నారు. చేల్మెడా అంజన్న, అనిల్ కుమార్, జావిద్, మజర్, అప్సర్ తదితరులు పాల్గొన్నారు.



కురుమ సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని కంకోల్ అభిషేక్ గార్డెన్‌లో కురుమ సంఘం రాష్ట్ర నాయకులు పైతర సాంయికుమార్, అందోల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శంకరయ్య, సంఘం నాయకులు అల్లాపూర్ నారాయణ, పెద్దలోడి వెంకటేశం, పెద్ద చెల్మెడ వెంకటశంల ఆధ్వర్య ంలో సమావేశాన్ని నిర్వహించి మునిపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షుడిగా తాటిపల్లి మల్లేశం కురమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా దిడ్గి వెంకటేశం (మల్లికార్జునపల్లి), ఉపాధ్యక్షులుగా గొర్రెగట్టు బక్కన్న (హైద్లాపూర్), సిహెచ్ సుధాకర్ (పెద్దలోడి), జి అంజయ్య (తక్కడపల్లి), కోశాధికారిగా అంకాల కొమరయ్య (ఖమ్మం పల్లి), సహాయ కోశాధికారిగా బాబు (గార్లపల్లి)తో పాటు కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు, గౌరవ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



ఇల్లు దగ్ధమైన బాధితురాలికి దాతల ఆర్థిక సాయం

నవతెలంగాణ-రాయికోడ్

కర్చాల్ గ్రామానికి చెందిన ఈడికి నిర్మలమ్మ ఇల్లు గత శనివారం విద్యుద్ఘాతంతో దగ్ధమైన విషయం విధితమే. కాగా బాధితురాలి కుటుంబానికి రజనీకాంత్ రెడ్డి రూ.10వేలు, జి శ్రీనివాస్ రెడ్డి మిత్ర బృందం రూ.20 వేలు, కర్చెల్ గ్రామ ఫ్రెండ్లీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ చంద్రశేఖర్,పవన్ కుమా ర్, సంఘన్న స్వామి, గౌస్ ఉద్దీన్, సల్మాన్ ఖాన్ , జగదీశ్వర్, అంజి, రాములు, సంగన్న పాల్గొన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
గురువారం 23 ఫిబ్రవరి 2023



విద్యార్థులకు రాగి జావ అందజేత



నవతెలంగాణ-మర్కుక్

సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ బెంగళూరు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు బెల్లం తో కూడిన రాగిజావను పంపిణీ చేయడం హర్షణీయమని మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ అన్నారు. బుధవారం మర్కుక్ పాఠశాలలలో 550 మంది విద్యార్థులకు రాగిజావ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు రమణారావు శ్రీనివాసరావు ,పద్మా రెడ్డి ,వందన, లావణ్య , తదితరులున్నారు.

వధువు వివాహానికి పుస్తెమట్టెల అందజేత



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన ముత్రాజపల్లి మంజుల మల్లయ్య కూతురు విజయ వివాహానికి సర్పంచ్ రావికంటి చెంద్రశేఖర్ తన సొంత ఖర్చులతో పుస్తె మట్టెలు బుధవారం అందజేశారు. రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఆడెపు బిక్షపతి, కొండపోచమ్మ డైరెక్టర్ మల్లం జానకి రాములు, పిఎసిఎస్ డైరెక్టర్ ఎడవల్లి వెంకటయ్య , కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ దొడ్డి మల్లేష్, యూత్ నాయకులు తుమ భాస్కర్ శ్రీపతి నర్సింలు ఉన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్



నవ తెలంగాణ-మిరు దొడ్డి

ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన వ్యక్తి కుటుంబాన్ని మోతే గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. అక్బర్ పేట భూంపల్లి మండలం మోతే గ్రామంలోని జంగం ఎల్లయ్య మృతి చెందారు. బుధవారం బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో సోలిపేట నరేష్, బోరం రాజేశ్వర్, మాయస చంద్రం, కమ్మర్ రవి, మాజీ ఎంపీపీ బోరం యాదయ్య, నర్మెట రంజిత్, తలారి చంద్రం, అల్వాల బుచ్చులు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ వాహన ర్యాలీని విజయంతం చేయాలి



నవతెలంగాణ-బెజ్జంకి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశానికి గురువారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కునంనేని సాంబశివ రావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి హాజరవుతున్న దృష్ట్యా బెజ్జంకి క్రాసింగ్ నుండి గుండ్లపల్లి వరకు చేపట్టనున్న సీపీఐ వాహన ర్యాలీని విజయవంతం చేయాలని బుధవారం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోలిరెడ్డి వెంకట రెడ్డి కోరారు. వాహన ర్యాలీకి సీపీఐ నాయకులు పెద్ద ఎత్తున హాజరై ఘన స్వాగతం పలికాలని మండల కార్యదర్శి బోనగిరి రూపేశ్ కోరారు.

అంధుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామానికి చెందిన అంధుడు గుర్రం శ్రీనివాస్ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబ యజమానికి కళ్ళు కనబడకపోవడం.. పూర్తిగా నిరుపేద కుటుంబం కావడంతో తమ వంతుగా బుధవారం ఆ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించినట్లు ఎంపీటీసీ నాగుల స్రవంతి ప్రశాంత్ తెలిపారు. కార్యక్రమంలో మాల సంఘం అధ్యక్షులు స్వామి, చంద్రం, ఎల్లం ,కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ నెల 23 నుంచి మార్చి 2వ తేదీ వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని సీపీ ఎన్.శ్వేత అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదని, నిర్వహించాల్సి వస్తే ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, స్టూడెంట్స్ కు ఇబ్బందులు కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు డిజె సౌండ్ వినియోగంపై కూడా నిషేధాజ్ఞలు విధించినట్లు ఆమె తెలిపారు.

గజ్వేల్ మున్సిపల్ అభివృద్ధికి సీఎం ప్రత్యేక దృష్టి

మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి పై ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అభివృద్ధికి కృషి చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. బుధవారం కౌన్సిల్ సభ్యులుగా చైర్మన్ ప్రాతినిధ్య వహిస్తున్న 18వ వార్డులో సీసీ రోడ్లకు కాలనీ వాసులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా అనేక అభివృద్ధి కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ లో అభివృద్ధికి డోకా లేదని నిధులు మంజూరు చేశారని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాలనీ వాసులు జయరాం రెడ్డి, రమణారెడ్డి, అమరేందర్రావు, వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి





నవ తెలంగాణ-మిరుదొడ్డి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి లక్ష్మీ లింగం, డిసిసిబి డైరెక్టర్ బక్కి వెంకటయ్య అన్నారు. మిరుదొడ్డి మండలం అందే గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కంటి సమస్యతో బాధపడుతున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడంతోపాటు అద్దాలను పంపించడం జరుగుతుందన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆరోగ్య పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకొని, ఆరోగ్య సమాజ నిర్మాణానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకర్, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణ, ఎంపీటీసీ లలిత, డాక్టర్ నీలోఫర్, సుల్తానా, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పదవులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్:: రాష్ట్రంలో కంటి సమస్యలు లేని ప్రజలు ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందని రాయపోల్ ఏఎంసీ చైర్పర్సన్ ఇప్ప లక్ష్మి అన్నారు. బుధవారం రాయపోల్ మండలం తిమ్మక్ పల్లి గ్రామంలో ప్రిస్క్రిప్షన్ కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అన్ని గ్రామాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించామని ప్రజల నుండి పెద్ద స్పందన వచ్చిందని ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని, అలాగే ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అరుణ, అంగన్వాడి టీచర్ సునీత, ఆశ వర్కర్ మార్త, బీఆర్ఎస్ నాయకులు ఇప్ప దయాకర్, కర్ణంపల్లి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ -దౌల్తాబాద్: మండల పరిధిలోని మల్లేశంపల్లి దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని మల్లేశం పల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం మండల సమన్వయ సమితి అధ్యక్షుడు స్టీవన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏ ఒక్కరూ నిర్లక్ష్యం చేయరాదని ప్రజలను విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కోట్లాది రూపాయల ఖర్చు చేసి ప్రవేశపెట్టిన ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ స్వాగతించి పేద ప్రజల అంధత్వం నుంచి కాపాడాల్సిన అవసరం ఉందని ప్రజాప్రతితులను విజ్ఞప్తి చేశారు. అదే మాదిరిగా వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి క్యాంపుకు వచ్చే విధంగా ప్రజలను ప్రోత్సహించవలసిన అవసరం ఉందని తెలిపారు. అప్పుడే ముఖ్యమంత్రి కన్న కలలు సహకారం అవుతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల



సర్పంచ్ల గౌరవ అధ్యక్షులు దార సత్యనారాయణ స్థానిక ఎంపీటీసీ బోటు క తిరుపతి యాదవ్ హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్



నవతెలంగాణ-అక్కన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి సంక్షేమ పథకాలలో అర్హులను గుర్తించి వారికే అందేలా ప్రభుత్వం దృష్టిచారించాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. బుధవారం పల్లె పల్లెకు సీపీఐ-ప్రజల వద్దకు సీపీఐ కార్యక్రమంలో భాగంగా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం పలు గ్రామాల్లో కపూర్ నాయక్ తండా, మలచెర్వు తండా, నందారం, ధర్మారం,పోతారం, రేగొండ లలో సిపిఐ బృందంతో కలిసి ఆయన పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు..పర్యటన లో బాగంగా పవన్ గారిని గోవర్ధనగిరి గ్రామంలో శాలువాతో గ్రామస్థులు సన్మానించారు. సందర్భంగా మంద పవన్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతు న్నటువంటి సంక్షేమ పథకాలు కేవలం అధికార పార్టీ నేతల కనసన్నల్లో జరుగుతుందని, ధరణి పోర్టల్ ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తే ఇంకా ఎక్కువ ఇబ్బందులు రైతులు ఎదురుకోవాల్సి వస్తుందని అన్నారు. పల్లె పల్లెకు సీపీఐ- ప్రజలు వద్దకు సీపీఐలో భాగంగా ప్రజల దగ్గర నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. నందరాం గ్రామానికి చెందిన బొమ్మ బీరయ్య ఇటీవల మరణించగా ఆ కుటుంబాన్ని సీపీఐ బృందం పరామర్శించింది. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడల వనేశ్, మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు జేరిపోతుల జనార్ధన్ సిపిఐ నాయకులు మాడిశెట్టి శ్రీధర్,మంద శ్రీను, బొజ్జపురి రాజు,బెక్కంటి సంపత్,వేల్పుల ప్రసన్న కుమార్, సీపీఐ పలు గ్రామాల కార్యదర్శులు మెడవేని సారయ్య,గట్టు బాబు భూమిరెడ్డి, లింగాల బాబు, చీకట్ల తిరుపతి, మహిళా సమైక్య నాయకురాలు యాద పద్మ తదితరులు పాల్గొన్నారు..

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ - సిద్దిపేటరూరల్:

ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని చిన్నగుండవెల్లిలో బుధవారం చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సల్మాన్(28) ఉపాధి నిమిత్తం రెండేళ్ల క్రితం సిద్దిపేట పట్టణానికి వలసవచ్చాడు. పట్టణంలో సింగోజు శ్రీనివాస్ అనే వ్యక్తి వద్ద వెల్డింగ్ పనులు చేస్తున్నాడు. పనిలో భాగంగా చిన్నగుండవెల్లి పాఠశాలలో (మన ఊరు మనబడి) భాగంగా పాఠశాలలో భోజనశాల గది నిర్మాణ పనులు జరుగుతున్నాయి. పనులు జరుగుతున్న క్రమంలో పైపులు అమర్చుతున్నారు. ఈ క్రమంలో నిర్మాణ గదిపై నుంచి విద్యుత్తు తీగ ఉండడంతో పైపు విద్యుత్తు తీగకు తగిలింది. దీంతో సల్మాన్ ఒక్కసారిగా కింద కుప్పకూలిపోయాడు. గమనించిన తోటి పనివారు వెంటనే సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. సింగోజు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



గజ్వేల్‌కు వన్నెతెస్తున్న రామకోటి

నవ తెలంగాణ -గజ్వేల్

చక్కటి చిత్రకారుడు , ఆధ్యాత్మిక భావాలు కలిగిన రామకోటి రామరాజు నైపుణ్యం వెలకట్టలేనిదని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రామకోటి భక్త సమాజం వ్యవస్థాపకులు రామరాజు 25 కేజీల ఆవాలతో వేసిన సీఎం కేసీఆర్ చిత్రపటాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి,రహీం, నాచగిరి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు నవాజ్ మీరా, రాష్ట్ర నాయకులు ఖాజా విరసత్ అలి, మార్కెట్ డైరెక్టర్ సయ్యద్ మతీన్,అంబడాస్ గౌడ్, స్వామి చారి,తదితరులు పాల్గొన్నారు.



సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం ప్రారంభం

నవ తెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామంలో సీతారామ లక్ష్మణ ఆంజనేయ పోచమ్మ తల్లి ముత్యాలమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్ఠ మహెూత్సవం బుధవారం ప్రారంభమైనట్లు సర్పంచ్ నాంపల్లి సవిత చంద్రశేఖర్ తెలిపారు. ధర్మకర్తలు మొగుళ్లపల్లి ఉపేందర్, మొగుళ్ళపల్లి కృష్ణమూర్తి, నాంపల్లి సవిత చంద్రశేఖర్, దాతలు గ్రామస్తుల సహకారంతో సీతారామ లక్ష్మణ ఆంజనేయ పోచమ్మ తల్లి ముత్యాలమ్మ తల్లి దేవాలయం నిర్మించి ముక్కమల మహా క్షేత్రం శ్రీ యజ్ఞ పురాదీశ్వరి ప్రపంచ వాసవి మహాపీఠాధిపరులు పరమ పూజ శ్రీశ్రీశ్రీ శ్రీధర్ స్వామీజీ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు ఈ నెల 22 నుండి 24 వరకు జరుగుతుందని ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆమె తెలిపారు

నట్టల నివారణ మందుల పంపిణీ





నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

గొర్రెలకు వచ్చే వ్యాధులతో జాగ్రత్తగా ఉండాలని నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని గొర్రెల కాపరుల ఉమ్మడిజిల్లా చైర్మన్ పోచబోయిన శ్రీహరి యాదవ్, అర్బన్ ఎంపీపీ సవితా ప్రవీణ్ రెడ్డి, జిల్లా పశు వైద్యాధికారి జగత్ కుమార్ రెడ్డి అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లిలోని గొర్రెల హాస్టల్లో బుధవారం నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏడి సత్యపాల్ రెడ్డి, మండల పశువైద్యాధికారులు చతుర్వేది, వేణుగోపాల్ పిఏసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్, యాదవ సంఘం అధ్యక్షులు మామిండ్ల ఐలయ్య యాదవ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ ప్రవీణ్ రెడ్డి,డైరెక్టర్ పాతుకుల వెంకటేష్ యాదవ్, వార్డ్ సభ్యులు చింతల కుమార్ యాదవ్, మఠంరాజు యాదవ్, జేపీ ,పయ్యావుల రమేష్ , చింతల మల్లేశం ,జంపెల్లి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్: జగదేవపూర్ మండలం లింగారెడ్డిపల్లిలో బుధవారం పశువులకు నట్టల నివారణ మందు పంపిణీ శిబిరాన్ని మండల పశు వైద్యాధికారి శ్వేత, ఉపసర్పంచ్ బాలకిషన్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి శ్వేతా మాట్లాడుతూ నట్టల నివారణ కార్యక్రమంను ప్రతి రైతు వినిగించుకోవాలి అన్నారు. మండలంలో వారం రోజులపాటు శిబిరం కొనసాగుతుందని, ప్రతి రైతు విధిగా తమ జీవాలకు నట్టల నివారణ మందులను వేయించాలని సూచించారు. గ్రామంలో 1220 గొర్రెలకు, 270 మేకలకు నట్టల నివారణ మందును వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వి ఏ శ్రీనివాస్, ఓఎస్ హరిప్రసాద్ రైతులు బక్కయ్య మహేష్ యాదగిరి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉమామహేశ్వర రథోత్సవం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో గల ఉమామహేశ్వర బ్రహ్మెూత్సవాలు గత ఐదు రోజులుగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం ఆలయ నుండి రథం పై శివపార్వతులు విగ్రహాలను కూర్చుండ బెట్టి పూర విధుల గుండా ఊరేగించారు .భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి గుండం భట్ల వెంకట నరసింహశర్మ,గ్రామ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్, ఎంపీటీసీ గోలి నరేందర్, ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి, ఉమా మహేశ్వర స్వామి ఆలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్ గుప్త,ఉమా మహేశ్వర స్వామి ఆలయ కమిటి సభ్యులు కె. మహేందర్ రెడ్డి, దుద్దెడ నర్సింలు గౌడ్, లక్ష్మణ్, లింగని రాములు,మాజీ చైర్మన్ ఎం. బాల్ రెడ్డి, గుడాల అశోక్,బల్లి నాగరాజు, సుదర్శన్ గౌడ్,రాముగౌడ్, అంజనేయులు, వెంకటేష్, నాయకులు మీసాల శ్రీనివాస్ రెడ్డి, మోహన్ పంతులు, బల్లి నాగరాజు, కె.శ్రీనివాస్ రెడ్డి, యాదవరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రుక్మారెడ్డి, సుదర్శన్ గౌడ్, రాముగౌడ్, కుమ్మరి కనకయ్య ఆర్.నాగరాజు, లింగని నాగరాజు, అంజనేయులు, వెంకట్, తిరుపతి, లక్ష్మణ్, తదితరులున్నారు.

భాస్కర్.. సార్‌తో కలిసి సినిమా చూశాం



నవ తెలంగాణ- గజ్వేల్

సార్ సినిమాను గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ సార్ తో కలిసి చూసామని వర్గల్ మండలం అనంతగిరిపల్లి పాఠశాల విద్యార్థులు తెలిపారు. బుధవారం స్థానిక సంతోష్ థియేటర్లో తమిళ హీరో ధనుష్ నటించిన సార్ చిత్రాన్ని చూసామని పాఠశాల ఉపాధ్యాయులు మల్లికార్జున్ అన్నారు. సార్ చిత్రాన్ని విద్యార్థులు చూస్తారని మాజీ మున్సిపల్ చైర్మన్ సమాచారం ఇచ్చామని, వెంటనే స్పందించి చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శనకు అనుమతి ఇచ్చినట్లు చెప్పారు. దీంతో విద్యార్థులు చిత్రాన్ని చూసి నేటి విద్యా వ్యవస్థకు దర్పనం పట్టే చిత్రంగా ఉందని విద్యార్థులు, ఉపాధ్యాయుడు మల్లికార్జున్ పేర్కొన్నారు. గురు శిష్యులు అనుబంధాన్ని అందంగా చూపించారని పేర్కొన్నారు. సాధారణ ఉపాధ్యాయులు తలుచుకుంటే తన విద్యార్థులను ఎలా మర్చిపోగలలో నిరూపించిన చిత్రమని వారు చెప్పారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

గజ్వేల్ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

గజ్వేల్ మండల పరిషత్ అధ్యక్షురాలు దాసరి అమరావతి శ్యామ్ మనోహర్



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మండల పరిషత్ అధ్యక్షురాలు దాసరి అమరావతి శ్యామ్ మనోహర్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కృషితో మండలానికి దశలవారీగా నిధులు మంజూరు అవుతున్నాయని చెప్పారు. అన్ని గ్రామాల్లో హరితహారం, పల్లె ప్రకృతి వనాలు, స్మశాన వాటికలు, సీసీరోడ్లు, మురికి కాలువ నిర్మాణానికి నిధులు విడుదల చేశారని చెప్పారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సైతం బి ఆర్ ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని ఆమె చెప్పారు. ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలు చేస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా నీటిని అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ అన్నారు. కాళేశ్వరం ద్వారా గజ్వేల్‌లోని మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ కు సాగునీరు చేరుతుందని తెలిపారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్: ఎమ్మెల్సీ



నవతెలంగాణ- గజ్వేల్

ఆపదలో ఉన్న కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటోందని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడేము కృష్ణారెడ్డి అన్నారు. గజ్వేల్ మండలం దిలాల్పూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కొంపల్లి బుచ్చయ్య ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలతో పాటు కార్యకర్తలను కూడా కాపాడుకోవాలని బాధ్యతతో ముఖ్యమంత్రి కేసీఆర్ బీమా పథకం తీసుకొచ్చారని గుర్తు చేశారు. ప్రమాద బీమా సౌకర్యం పార్టీ సభ్యత్వం ఉన్న ప్రతి కార్యకర్తకు వర్తిస్తుందని చెప్పారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 60 లక్షల మందికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉందని గుర్తు చేశారు. దిలాల్పూర్ లో పార్టీ కార్యకర్త చనిపోయినట్లు తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ గజ్వేల్ మండల అధ్యక్షులు బెండ మధు, దిలాల్పూర్ గ్రామ సర్పంచ్ దివ్య దయాకర్ రెడ్డి, మర్కుక్ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, పార్టీ సీనియర్ నాయకులు వెంకట నరసింహారెడ్డి, సింగల్ విండో వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, పాల రమేష్ గౌడ్ తదితరులు బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలంలోని మగ్దుంపూర్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. పాఠశాలలో పై తరగతి విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. డీఈఓగా సాత్విక, ఎంఈఓగా రేణుక, ప్రధానోపాధ్యాయులుగా హేమచందర్ వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారి ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయులు కొర్తివాడ నారాయణ, ఎం.డి. హర్షద్, విజయలక్ష్మి, రేణుకలు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.